

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని జూబ్లీహిల్స్ నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర సమాచార ప్రధాన కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, సమాచార కమిషనర్లు బోరెడ్డి అయోధ్య రెడ్డి, పీవీ శ్రీనివాస్ ,దేశాల భూపాల్. బాధ్యతలు చేపట్టి యేడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఆర్టీఐ కార్యకలాపాల గురించి ముఖ్యమంత్రి కి తెలియజేసిన సమాచార కమిషనర్లు.


ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## స్టేట్ విజన్

STATE VISION

శనివారం 30-05-2026 పేజీలు : 16




మైక్రోసాఫ్ట్ సంస్థలో ఏడాదికి 7 లక్షల ప్యాకేజ్ తో సెలెక్ట్ అయిన 11 మంది యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ విద్యార్థులు..

మొత్తం 14 మంది డేటా సైన్స్ మేనేజ్మెంట్ కోర్సు పూర్తి చేయగా 11 మంది మైక్రోసాఫ్ట్ సంస్థలో సెలెక్ట్ అయ్యారు

## టేక్మాల్ మండల కేంద్రంలో ఫర్టిలైజర్ల తనిఖీ



6 పేజీలో

## రూ. 30 లక్షల సోయా ఉత్పత్తుల కేంద్రం ను స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు తో కలిసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా



12 పేజీలో..

# ఎస్ఐఆర్ పైన అందరు అవగహన పెంచుకోవడం సంతోషం...

## గాంధీభవన్ లో సీఎం రేవంత్ రెడ్డి గారి స్పీచ్ పాయింట్స్



హైదరాబాద్, మే 30( విజన్ ఆంధ్ర) : ఎస్ఐఆర్ పైన అందరు అవగాన పెంచుకోవడం సంతోషకరమని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గాంధీ భవన్‌లో సిఎం మాట్లాడుతూ, ఎస్ఐఆర్ వల్ల సామాన్యులు, పేదలకు, కాంగ్రెస్ కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు రాబోతున్నాయో నాయకులు గుర్తించడం మంచి పరిణామం. ఎస్ఐఆర్ లంబాడీలు ,ఆదివాసీలు, వలస కార్మికులకు పెద్ద సమస్య కావొచ్చు. కొన్ని నియోజకవర్గాల్లో చాలా మంది వలస పోయారు.. మహిళలకు కూడా ఎస్ఐఆర్ వల్ల సమస్యలు ఎదురుకావొచ్చు.. ఎస్ఐఆర్ వల్ల దళితులు, మైనార్టీలు, మహిళల ఓట్లు పోయే అవకాశం ఉంది.. ఎస్ఐఆర్ వల్ల తలెత్తే సమస్యలకు పరిష్కారంపైన సంపూర్ణ అవగాహన పెంచుకోవాలి.. బూత్ ఎన్ రోలర్ సాయంతో గతంలో 90 రోజుల్లో 45 లక్షల డిజిటల్ మెంబర్ షిప్ చేయించాం.. ఎక్కువ సభ్యత్వం నమోదు చేయించిన వారికి రాహుల్ గాంధీ తో సన్మానం చేయించాం.. గతంలో కాంగ్రెస్ సభ్యత్వంలో కీలక పాత్ర పోషించిన ఎన్ రోలర్స్ ను ఎస్ఐఆర్ విషయంలో పరిగణనలోకి తీసుకోవాలి.. డిజిటట్ మెంబర్ షిప్ కోసం ప్రతి నియోజకవర్గంలో ఒక ఇంఛార్జ్ ను నియమించి నిరంతరం పర్యవేక్షించాం.. ఎస్ఐఆర్ కోసం 119 నియోజకవర్గాలు, 17 లోక్ సభ నియోజకవర్గాలకు ఇంఛార్జ్ ల నియమించాలి..

అసెంబ్లీ ఇంఛార్జ్ లు తప్పనిసరిగా నియోజకవర్గాల్లో ఉండాల్సిందే..

ఇంఛార్జ్ లు కరెక్ట్ గా పనిచేస్తే ఒక్క ఓటు కూడా డిలీట్ కాకుండా చూడొచ్చు..

ఇంఛార్జ్ మంత్రులు ప్రతి 10 రోజులకు ఒక రోజు పార్టీ కార్యక్రమాల కోసం పూర్తిగా పనిచేయాలి..

క్షేత్ర స్థాయికి వెళ్లి కార్యకర్తలను ఇంఛార్జ్ మంత్రులు కలవాలి..

నేను కూడా 10 రోజులకోసారి క్షేత్ర స్థాయిలో పార్టీ కార్యకర్తలను కలుస్తాను.. నెలలో మూడు రోజులు పార్టీ కార్యకర్తల కోసం సమయం ఇస్తా.. పార్టీ కోసం పనిచేయాల్సిందే.. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు ... ప్రతి ఒక్కరు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాల్సిందే.. నాతో పాటు ఎవరికి మినహాయింపు ఇవ్వొద్దు.. మాజీ పీసీసీ అధ్యక్షుల సలహాలు,సూచనలు తీసుకోవాలి.

దాదాపు గా నామినేటెడ్ పోస్టులను భర్తీ చేశాం.. పార్టీ తరుపున ఇప్పుడు వేలాది మంది సర్పంచ్ లున్నారు, మున్సిపల్ ఛైర్మన్లు, కౌన్సిలర్లు ఉన్నారు.. వలసలు పోయిన వారి ఓట్లు పోకుండా జాగ్రత్త పడాలి.. పార్టీ నాయకులంతా సమన్వయం తో ముందుకు వెళ్లాలి.. నాయకులు క్షేత్రస్థాయికి వెళ్తేనే కార్యకర్తలు బూత్ స్థాయికి వెళ్తారు.. రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలకు హైదరాబాద్ పరిధిలో బాధ్యత అప్పగించాలి... హైదరాబాద్ నగర పరిధిలోని 15 నియోజకవర్గాల్లో ఎస్ఐఆర్ పైన అసెంబ్లీల వారీగా సమావేశాలు పెట్టాలి.. ఎస్ఐఆర్ పైన మహిళా కాంగ్రెస్ తరుపున క్లస్టర్ల వారీ గా సమావేశాలు నిర్వహించాలి..



## యువత వృత్తి విద్యను అభ్యసించి ప్రయోజకులు కావాలి

భూపాలపల్లి జిల్లా మే 29 ( విజన్ ఆంధ్ర ) టాస్క్ కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ యువతకు నైపుణ్యాభివృద్ధి ఎంతో అవసరమని, ఇటువంటి కోర్సులు విద్యార్థుల భవిష్యత్తుకు దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులు నేర్చుకున్న నైపుణ్యాలను ఉపయోగించుకుని మంచి అవకాశాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంకేతిక విద్యతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గారు పలువురు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి వార్డు వారిగా సర్పంచ్ పర్యటన

దమ్మపేట మే 29( విజన్ ఆంధ్ర ): సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు శుక్రవారం 9వ వార్డులో ప్రజల సమస్యలను గుర్తించి, పరిష్కారం కొరకు కార్యదర్శి బండి అనంత కుమార్, 9 వ వార్డు సభ్యులు గోళ్ళ భవాని కృష్ణ యాదవ్ తో కలిసి కొత్తపేటలో వీధి వీధిన తిరిగారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను తెలుసుకుని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత సిబ్బందితో పనులు చేయించారు. ముఖ్యంగా మురుగునీటి కాలువలు, మంచినీరు నల్లాలో నెమ్మదిగా రావడం, సిమెంట్ రోడ్డు అంచుకు కంచె వేసి క్లాత్ కట్టి రోడ్డు టర్నింగ్ కనపడకుండా చేయడం, పాడు పడిన ఇండ్లను వదిలేసి చెత్త పెంచడం, రోడ్డు ప్రక్కన చెత్త వేసి ప్రదేశాలను కలుషితం చేయడం, మురుగు నీరు, వర్షపు నీరు వెళ్ళకుండా ఇండ్ల ముందు ర్యాంప్ లు, పంచాయతీ వారు జే.సి.బి పెట్టి శుభ్రం చేయిస్తాం అన్నారు. పెన్షన్ పెట్టుకునే వారిని అప్లై చేసుకోవాలని, పెన్షన్ తీసుకునే వారు లైవ్ ఫోటో దిగని వారిని లైవ్ ఫోటో తీయించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, బత్తుల సాయి, రూపా రాంబాబు మరియు చిన్నశెట్టి ముక్తేశ్వరరావు, పిట్టల శ్రీనివాసరావు, సిబ్బంది పగడాల గోపి, కాకాని గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

### - షాద్‌నగర్‌లో 37 మహిళా సంఘాలకు రూ.4 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ



షాద్ నగర్, విజన్ ఆంధ్రా మే 29: 99 రోజుల ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా షాద్‌నగర్ మున్సిపల్ కార్యాలయంలో మహిళా వారోత్సవాలలో భాగంగా శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ బస్వం, మున్సిపల్ కమిషనర్ సునీత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా 37 మహిళా సంఘాలకు రూ.4 కోట్ల వడ్డీ లేని రుణాలను మంజూరు చేసి చెక్కులను పంపిణీ చేశారు. మహిళల ఆర్థిక బలోపేతమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. మహిళలు స్వయం ఉపాధి దిశగా ఎదిగి కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపరచుకోవాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మహిళా సంఘాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతోందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికంగా మరింత బలపడాలని కోరారు. అలాగే ఆర్పీలకు పలు సూచనలు చేస్తూ గ్రామాలు, పట్టణాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి సేవాభావంతో పనిచేయాలని అన్నారు. "సృష్టికి మూలం అమ్మ... అధికారం శాశ్వతం కాదు... సేవే గొప్పదంటూ మహిళల పాత్రను కొనియాడారు. మున్సిపల్ కమిషనర్ సునీత పనితీరును ఎమ్మెల్యే అభినందిస్తూ ప్రజల సమస్యలపై వెంటనే స్పందించే మంచి అధికారిణిగా ప్రశంసించారు. అలాగే మున్సిపల్ చైర్మన్ బస్వం, వైస్ చైర్మన్ అందె మోహన్ సమన్వయంతో పట్టణ సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, ఆర్పీలు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ అడ్మిషన్లకు విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానం

### - ఇంటర్‌తో పాటు 6-10 తరగతులకు అడ్మిషన్లు ప్రారంభం

### - ప్రిన్సిపాల్ జి ప్రమీల

మర్పల్లి మే 29 (విజన్ ఆంధ్ర):ప్రభుత్వం విద్యార్థులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య బోధన చేపడుతుందని విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్యాబోధన ఉంటుందని విద్యార్థుల కు ప్రభుత్వ మోడల్ స్కూల్ లో ఇంగ్లీష్ మీడియంలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యాబోధన జరుగుతుందని ఈ అవకాశాన్ని విద్యార్థులు అంతా సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ జి ప్రమీల స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల/కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలు ప్రారంభమైనట్లు పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ జి. ప్రమీల శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆసక్తిగల విద్యార్థిని-విద్యార్థులు నేరుగా కళాశాలకు వచ్చి అడ్మిషన్లు పొందవలసిందిగా కోరారు. కళాశాలలో ఈ విద్యా సంవత్సరానికి గాను ఎంపీసీ, బైపీసీ, సీఈసీ కోర్సులతో పాటు నూతనంగా ఏసీఈ కోర్సును ప్రారంభించినట్లు తెలిపారు. ప్రతి కోర్సులో 40 సీట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

అదేవిధంగా పాఠశాలలో 6వ తరగతిలో 100 సీట్లు పూర్తిస్థాయిలో భర్తీ చేయనున్నట్లు, అలాగే 7, 8, 9, 10 తరగతులలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి కూడా ప్రవేశాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇటీవల ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసి మోడల్ స్కూల్ అడ్మిషన్ టెస్ట్ రాసిన 6 నుండి 8వ తరగతుల విద్యార్థుల మెరిట్ లిస్టును పాఠశాల/కళాశాలలో ప్రదర్శించినట్లు వెల్లడించారు. సంబంధిత ధ్రువపత్రాలతో వచ్చి వెంటనే ప్రవేశాలు పొందాలని మీ బంగారు భవిష్యత్తుకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఈ అవకాశాన్ని మండలంలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# నేను చనిపోలేదు... బ్రతికే ఉన్నాను :

ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలానికి చెందిన కొండ్రు రాములమ్మ ఆవేదన నేను చనిపోలేదు సార్... బ్రతికే ఉన్నాను అంటూ అధికారుల ఎదుట కన్నీటి పర్యంతమైంది ఓ వృద్ధురాలు. భర్త చనిపోయిన తర్వాత ప్రభుత్వం నుంచి వచ్చే వితంతు పింఛన్ కోసం రెండేళ్లుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న ఆమెకు చివరకు ఎదురైన సమాధానం మాత్రం షాకింగ్‌గా మారింది.

పింఛన్ కోసం దరఖాస్తు చేసిన కొండ్రు రాములమ్మను అధికారులు ఆన్‌లైన్‌లో 'మరణించిన వ్యక్తి'గా నమోదు చేశారు. దీంతో పింఛన్‌తో పాటు రేషన్ బియ్యం కూడా నిలిచిపోయాయి. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలానికి చెందిన కొండ్రు రాములు రెండు సంవత్సరాల క్రితం మృతి చెందగా, ఆయన భార్య రాములమ్మ వితంతు పింఛన్ కోసం దరఖాస్తు చేసుకుంది. అప్పటి నుంచి పింఛన్ వస్తుందనే ఆశతో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉంది. నాయకులను, అధికారులను వేడుకున్నా ఎవరూ పట్టించుకోలేదని వాపోతోంది. ఇటీవల రాములమ్మ మనవడు ఆన్‌లైన్‌లో పింఛన్ స్టేటస్ పరిశీలించగా, ఆమె పేరును 'మరణించిన వ్యక్తి'గా నమోదు చేసినట్లు బయటపడింది. అంతేకాకుండా ఎవరూ దరఖాస్తు చేయకుండానే డెత్ సర్టిఫికెట్ జారీ చేసినట్లు తెలిసి కుటుంబ సభ్యులు అవాక్కయ్యారు. బ్రతికుండగానే నన్ను చంపేశారు సార్" అంటూ రాములమ్మ అధికారుల కాళ్లపై పడుతూ వేడుకోవడం అక్కడున్న వారిని కలిచివేసింది. మండల పరిషత్ కార్యాలయానికి పింఛన్ కోసం వెళ్లిన వృద్ధురాలికి ఎదురైన ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. రఘునాథపాలెం మండలంలో వృద్ధాప్య, వితంతు, దివ్యాంగ పింఛన్ల కోసం వేలాది మంది దరఖాస్తు చేసుకున్నప్పటికీ, వాటిని సక్రమంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఇదిలా ఉండగా, అదే గ్రామానికి చెందిన కొమ్ము పుల్లయ్యకు కూడా ఇలాంటి పరిస్థితి ఎదురైంది. ఐదు సంవత్సరాల క్రితం ఆయన భార్య పుల్లమ్మ మృతి చెందగా, అధికారులు పొరపాటున పుల్లయ్యనే చనిపోయినట్లు నమోదు చేసి డెత్ సర్టిఫికెట్ జారీ చేసినట్లు తెలిసింది. అప్పటి నుంచి పింఛన్ కోసం తిరుగుతున్న పుల్లయ్యకు, మీరు చనిపోయినట్లుగా స్టేటస్‌లో ఉంది అని అధికారులు చెప్పడంతో ఆయన షాక్‌కు గురయ్యాడు. ఒకే గ్రామంలో ఇద్దరిని బ్రతికుండగానే చనిపోయినట్లుగా నమోదు చేయడం ఎలా జరిగిందనే దానిపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది అధికారుల నిర్లక్ష్యమా? లేక ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే సిబ్బంది తప్పిదమా? అని ప్రశ్నిస్తున్నారు. అయితే రాములమ్మ, పుల్లయ్య ఇద్దరూ పింఛన్‌కు అర్హులేనని గ్రామస్తులు స్పష్టం చేస్తున్నారు. వెంటనే కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ఎంపీడీవో వివరణ...

ఒకే గ్రామంలో ఇద్దరిని చనిపోయినట్లుగా నమోదు చేసి డెత్ సర్టిఫికెట్లు జారీ కావడంపై స్థానిక ఎంపీడీవో అశోక్‌ను సంప్రదించేందుకు 'దిశ' ప్రయత్నించగా, ఆయన ఫోన్‌కు స్పందించలేదు.

మంచి పద్ధతి కాదు... సుశీల, స్థానికురాలు

మా గ్రామంలో బ్రతికుండగానే ఓ వృద్ధురాలిని చనిపోయిందని నమోదు చేయడం దారుణం. పింఛన్ రాకపోయినా పర్వాలేదు కానీ బ్రతికున్న వ్యక్తిని చనిపోయినట్లుగా చూపించడం చాలా బాధాకరం.



అధికారులు వెంటనే తమ తప్పును సరిదిద్దుకుని రాములమ్మకు పింఛన్ వచ్చేలా చూడాలి.

నా భార్య చనిపోతే నన్నే చంపేశారు.. కొమ్ము పుల్లయ్య

ఐదు సంవత్సరాల క్రితం నా భార్య పుల్లమ్మ చనిపోయింది. అప్పటి నుంచి పింఛన్ కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నాను. తీరా చూస్తే నేను చనిపోయినట్లుగా నమోదు చేశారని తెలిసి కంగుతిన్నాను. ఇప్పుడు రాములమ్మ పరిస్థితి కూడా అలాగే ఉండటంతో బయటకు వచ్చాను. మాకు న్యాయం చేసి పింఛన్ ఇప్పించాలి.

## వర్గీకరణ ఫలాలను ప్రతి మాదిగ బిడ్డ సద్వినియోగం చేసుకోవాలి

ధర్మసాగర్ , మే 30 విజన్ ఆంధ్ర ప్రతినిధి : గ్రామాలకు తరాలండి కార్యక్రమంలో భాగంగా ఈరోజు ధర్మసాగర్ మండలంలోని ముప్పారం గ్రామంలో లివీశాలి గ్రామశాఖ అధ్యక్షులు గొల్లపల్లి అనిల్ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ విద్యార్థులతో గ్రామా సమావేశం నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా ఎమ్మెర్పీ జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ, పాల్గోని మాట్లాడుతూ, మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితంగా ఎస్సీల వర్గీకరణ సాధించుకున్నామని పోరాటాల ఫలితంగా సాధించుకున్న వర్గీకరణ ఫలాలను గ్రామంలోని చదువుకున్న యువత అందిపుచ్చుకోవాలని మరియు చదువు మధ్యలో ఆపిన విద్యార్థులు మల్లి చదువు పైన దృష్టి సారించాలని చదువుకోవాలని ఉత్సాహంతో ఉన్న యువతకు వీశాలా ఎల్లా వేళల అండగా నిలబడుతుందని తెలిపారు. కావున మాదిగ విద్యార్థినిడవిద్యార్థులు ఎవ్వరు కూడ మధ్యలో చదువు ఆపకూడదు అన్నారు, ఈ కార్యక్రమంలో ...ఎమ్మార్పిఎస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు కందుకూరి ప్రభాకర్,గ్రామపెద్దలు కందుకూరి శంకర్, సిద్దెంకి కృష్ణ, చిట్యాల బాలస్వామి,కందుకుకూరి నాగులు, రవి, లక్ష్మన్, చిట్యాల రవి,వస్కుల శ్రీకాంత్,రఘు, కందుకూరి బాల స్వామి,మాదిగ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ ఉపాధ్యక్షులు గా గౌరీశంకర్

**- నియామక పత్రం అందజేసిన అధ్యక్షులు లక్ష్మి నారాయణ**



తొర్రూరు మే 29 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులుగా మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణానికి చెందిన ప్రొద్దుటూరీ. గౌరీ శంకర్ ను రాష్ట్ర అధ్యక్షులు, అమరవాది. లక్ష్మీనారాయణ , హైదరాబాద్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేసినారు. అమరవాది లక్ష్మీనారాయణ కు చేదోడు వాదోడుగా అతను చేసే కార్యక్రమాలలో ముందుండి ఉమ్మడి వరంగల్ జిల్లాలో తనకంటూ ప్రత్యేకతను చాటుకుని ఆర్యవైశ్య సంఘంలో వాసవి క్లబ్ సేవా కార్యక్రమాలలో ముందుండి పాల్గొనే వ్యక్తి ప్రొద్దుటూరి. గౌరీ శంకర్. గౌరీ శంకర్ గతంలోరాష్ట్రఉపాధ్యక్షులుగా ఈసారి రెండవసారిగా నియామక పత్రం అందుకోవడం ఆర్యవైశ్య ప్రజలకు దక్కిన గౌరవంగా భావిస్తున్నారు. ఆర్యవైశ్యులకు ఏ సహాయ సహకారాలు అందించుటలో ముందుండే గౌరీ శంకర్ ఎన్నో ఉన్నత శిఖరాలకు అందుకోవాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్యవైశ్య సోదరులు ఆశిస్తున్నారు.

# పింఛన్ ధారులకు అల్పాహారం పంపిణీ

కొడంగల్, మే 29(విజన్ ఆంధ్ర ):కొడంగల్ పట్టణంలోని పోస్ట్ ఆఫీసులో ప్రతి నేల వచ్చే పింఛన్ ధారులకు రెండవ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ ఆర్, వాణి శ్రీ మధుయాదవ్
అల్పహారం అందించారు. కొడంగల్ పట్టణంలో ని పోస్ట్ ఆఫీస్ లో తమ పింఛన్ డబ్బులు తీసుకొనేఅందుకు ప్రతి నేల వచ్చే వికలాంగులకు, వితంతువులకు, వయోవృద్దులకు ఆసరా గా ఉండేందుకు పోస్ట్ ఆఫీస్ కేంద్రం సమీపంలో శుక్రవారం కొడంగల్ మున్సిపల్ కౌన్సిలర్ ఆర్, వాణి శ్రీ యాదవ్ ముఖ్య అతిథి డా. హిరలాల్ ఆధ్వర్యంలో పింఛన్ దారులుకు అల్పాహారం, త్రాగు నీటి సౌకర్యం కల్పించారు. ఎండల తీవ్రత నేపథ్యలో వృద్దులకు ఇబ్బంది కల్గకుండా తమ వంతు సహాయంగా అల్పాహారం, మంచినీటి సౌకర్యం ఏర్పాట్లు చేసినట్లు మధు యాదవ్ పేర్కొన్నారు.పింఛన్ దారులకు అల్పాహారం, మంచినీటి



సౌకర్యం ఏర్పాటు చేసిన కౌన్సిలర్ వాణిశ్రీ మధు యాదవ్ చేసిన సహాయం పై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో శేఖర్, మాస్టర్ చిన్న ,కేపీ వేణు, మోహన్, పాశ్యం శీను, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం వల్ల కాంట్రాక్టర్ ఆగడాలు: తూములు ఎత్తేస్తున్నా చర్యలు శూన్యం....?

**ఇరిగేషన్ శాఖ సహకారం లేకుండా తూములెత్తడం సాధ్యమా మాజీ అధ్యక్షుడి పాత్రపై అనుమానం...?**

**-మత్స్య శాఖ ఏడీ అనుమతి లేకుండా ఒక్కో భాగం రూ.6000కి విక్రయం సాధ్యమా...?**

**-ఇరిగేషన్ మత్స్యశాఖ అధికారుల కనుసైగల్లోనే దందా జరుగుతోందా..?**

**-అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల 500 ఎకరాల ఆయకట్టు బలి....?**

**-కాంట్రాక్టర్ స్వలాభం కోసం చెరువు ఖాళీ: దాహంతో అలమటిస్తున్న మూగజీవాలు....!**

చింతకాని, మే 29 విజన్ ఆంధ్ర.. నీళ్లు లేక మూగజీవాలు దాహంతో అల్లాడిపోతున్నాయి. భూగర్భ జలాలు రోజురోజుకు పాతాళానికి పడిపోతున్నాయి. బోర్లు, బావులు పూర్తిగా ఎండిపోయి నీటి కోసం జీవరాశి విలవిల్లాడుతున్న దుస్థితి నెలకొంది. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని చింతకాని మండల పరిధిలోని నామవరం-జగన్నాథపురం రెవెన్యూ పరిధిలోని తుమ్మలమ్మ చెరువు పరిస్థితి అత్యంత దారుణంగా తయారైంది. ఈ పరిస్థితికి చాపల చెరువు కాంట్రాక్టర్ స్వలాభాపేక్షే కారణమని ఆయకట్టు రైతులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. రాత్రి ఐదు గంటలకు తూములు తీసి ఉదయం ఐదు గంటలకు తిరిగి మూసివేస్తున్నారని, అలా రాత్రివేళల్లో నీటిని ఇష్టానుసారంగా విడుదల చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. దీని వెనుక కొందరి అండదండలు ఉన్నాయన్న అనుమానాలను రైతులు వ్యక్తం చేస్తున్నారు. ఇరిగేషన్ శాఖ సహకారం లేకుండా నీటి విడుదల సాధ్యం కాదని, చెరువు పరిధిలోని తూముల తాళాలు సంబంధిత శాఖ వద్దనే ఉంటాయని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇరిగేషన్, మత్స్యశాఖ అధికారులకు తెలియకుండా ఇదంతా జరిగే అవకాశమే లేదని, వారి కనుసైగల్లోనే ఈ అక్రమాలు జరుగుతున్నాయేమోనని రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఎండాకాలంలో చెరువుల్లో నీళ్ల లేక అడుగంటినా మిగిలిన నీటిని కూడా తోడేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన చెరువు భాగాలను ఒక్కో భాగం రూ. 6,000 చొప్పున విక్రయిస్తున్నారని, ఇలా బహిరంగంగా అమ్మకాలు జరుగుతుంటే సంబంధిత మత్స్య శాఖ అనుమతులు ఎలా వచ్చాయని రైతులు నిలదీస్తున్నారు. పదవీకాలం ముగిసినా కొందరు ఇంకా జోక్యం చేసుకుంటూ కాంట్రాక్టర్‌కు సహకరిస్తున్నారన్న ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. ఈ విషయంపై కాంట్రాక్టర్‌ను రైతులు నిలదీస్తే బెదిరింపులకు దిగుతున్నట్లు రైతులు చెబుతున్నారు. ఈ చెరువు ఆయకట్టు కింద దాదాపు 500 ఎకరాలకు సాగునీరు అందుతుందని, నీటిని నిరంతరం విడుదల చేయడం వల్ల రాబోయే ఖరీఫ్ పంటకు తీవ్ర ఇబ్బందులు తప్పవని రైతులు ఆందోళన చెందుతున్నారు. కాంట్రాక్టర్ లాభాపేక్ష కోసం నీళ్లను విడుదల చేస్తూ భాగాల అమ్మకం, దీనికి సంబంధిత శాఖల అనుమతులు, ఇరిగేషన్ శాఖ పాత్రపై జిల్లా కలెక్టర్ వెంటనే లోతైన విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయకట్టు రైతులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి 500 ఎకరాల ఆయకట్టును, మూగజీవాలను కాపాడాలని రైతులువేడుకుంటున్నారు...

## బౌరంపేటలో డ్రైనేజ్ సమస్యలపై ప్రత్యేక దృష్టి

## ల్యాండ్‌మార్క్-2 ప్రాంతాన్ని పరిశీలించిన జోనల్ కమిషనర్ పింకేశ్ కుమార్

కుత్బుల్లాపూర్, మే 29 (విజన్ ఆంధ్ర): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ చేపట్టిన వార్డు పరిశీలన కార్యక్రమంలో భాగంగా జోనల్ కమిషనర్ పింకేశ్ కుమార్, ఐఏఎస్ శుక్రవారం బౌరంపేట పరిధిలోని ల్యాండ్‌మార్క్-2 ప్రాంతాన్ని సందర్శించి అక్కడ నెలకొన్న డ్రైనేజ్ సమస్యలను పరిశీలించారు. ఈ నేపథ్యంలో స్థానిక ప్రజల నుంచి సమస్యలను నేరుగా తెలుసుకున్న ఆయన, పెండింగ్‌లో ఉన్న డ్రైనేజ్ పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వీధులు పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక చర్యలు చేపట్టడంతో పాటు రోడ్ల పక్కన పెరిగిన పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని సూచించారు. అలాగే కాలనీలో చెత్త పేరుకుపోకుండా నిరంతర పారిశు



ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. రోడ్ల పక్కన పేరుకుపోయిన సీ అండ్ డీ (కన్స్ట్రక్షన్ అండ్ డెమాలిషన్) వ్యర్థాలను తక్షణమే తొలగించాలని ఆదేశించారు. స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికీ వెళ్లి తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఇంటి వద్దకు వచ్చే స్వచ్ఛ ఆటోలకు చెత్తను అందజేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కమర్షియల్ షాపులు, హోటళ్ల వద్ద తప్పనిసరిగా డస్ట్‌బిన్లు ఏర్పాటు చేసుకోవాలని స్పష్టం చేసిన జోనల్ కమిషనర్, నిబంధనలు పాటించని వారిపై "నో బిన్ -- నో లైసెన్స్" విధానాన్ని కఠినంగా అమలు చేయడంతో పాటు జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణికరణ్, డిప్యూటీ ఇంజనీర్లు అన్వేష్ రెడ్డి, పాపమ్మ, అసిస్టెంట్ ఇంజనీర్లు సురేందర్ నాయక్, అశోక్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ పి. సాత్విక్, ఎస్ఎఫ్ఏలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు టోపీలు అందజేసిన గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్

భువనగిరి మే(29): వేసవి కాలం దృష్ట్యా ఎండలో ఎంతో ఇబ్బంది పడుతున్న గ్రామ ఉపాధి హామీ కూలీలు పనిచేసే సమయం లో టోపీలు దరిస్తే ఎండ ప్రభావం నుండి కొంత తట్టుకోగలరని గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ అన్నారు . ఈ సందర్భంగా వారి స్వంత ఖర్చులతో దాదాపు 100 మంది ఉపాధి కూలీలకు టోపీలు అందించడం అందించినారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో దినకర్ , వి.ఆర్ ఏ ఈ శ్యామ్ సుందర్ రెడ్డి ,సామాజిక వేత్త డా, ర్యాకల శ్రీనివాస్ ,పంచాయతీ కార్యదర్శి,ఉపసర్పంచ్, వార్డు సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## తాండూర్‌లో జూనియర్ కళాశాల తరగతులు ప్రారంభించాలని

# బీఆర్ఎస్వీ రాస్తారోకో

బెల్లంపల్లి మే 29 విజన్ ఆంధ్ర : మంజూరైన జూనియర్ కళాశాల తరగతులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు బడికల శ్రావణ్ ఆధ్వర్యంలో శుక్రవారం తాండూర్ మండల కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో జాతీయ రహదారిపై రాస్తారోకో చేసారు .ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్ మాట్లాడుతూ బెల్లంపల్లి నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో జూనియర్ కళాశాలలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాండూర్ మండలానికి మంజూరైన జూనియర్ కళాశాల సంవత్సరకాలం గడిచిన నేటికీ తరగతులు ప్రారంభం కాలేదన్నారు . ఎమ్మెల్యే నిర్లక్ష్యం కారణంగా మండలంలో పదో తరగతి పూర్తి చేసిన సుమారు 300 మంది విద్యార్థులు ఇంటర్ విద్యకు దూరమవుతున్నారని విమర్శించారు, ఈ సంవత్సరమైనా ఇంటర్ తరగతులు ప్రారంభించాలీ, లేనిపక్షంలో టిఆర్ఎస్వి ఆధ్వర్యంలో ఆందోళనలో చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు సూర్య (చింటూ), బుద్దర్తి సుమంత్, రాకేష్, రిజవాన్, వెంకటేష్, చోదన్, సారయ్య, ప్రశాంత్, సాయి, అక్రమ్, జుబైర్, సాహెల్, జాడి పోశం, ముబీన్, రమేష్, హర్ష వర్ధన్, సాయి ప్రసాద్, గంధం క్రిష్ణ, కుమార్, ఫెరోజ్ తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**- సోయా యూనిట్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే**

**- ఉట్నూర్ లో 67, ఇంద్రవెల్లి లో 117 కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి**

**- అడవి జంతువు దాడిలో మృతి చెందిన కుటుంబానికి 10 లక్షల చెక్కు అందజేత**



ఉట్నూర్, మే 29, (విజన్ ఆంధ్ర) : ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ లబ్ధిదారులకు 67 కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే బోజ్జు మాట్లాడుతూ పేదింటి పెద్దన్నల ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు అండగా ఉంటున్నారు అని, పేదవారి సంక్షేమం కోసమే ప్రభుత్వం అనేక పథకాలు తీసుకొస్తుంది అని, ప్రజలు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గుర్తించి ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు.

ఇంద్రవెల్లి: ఇంద్రవెల్లి మండలంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మహిళా వారోత్సవాల్లో జిల్లా కలెక్టర్ రాజర్షిషా తో కలిసి పాల్గొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారు. ఇంద్రవెల్లి, ఉట్నూర్ మండల మహిళా సంఘాల స్వయం ఉపాధి సోయా యూనిట్ ను ప్రారంభించారు. మహిళా సంఘాల స్వయం ఉపాధి కి 27 లక్షల చెక్కును పంపిణీ చేశారు. వారోత్సవాల్లో బాగంగా మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేస్తున్న స్వయం ఉపాధి స్టాల్స్ నీ జిల్లా కలెక్టర్ రాజర్షిషా తో కలిసి తిలకించారు. వాటి ప్రత్యేకతను తెలుసుకున్నారు. మోవా లడ్డు, పలు తిను బండరాలను టేస్ట్ చేశారు. ఇంద్రవెల్లి మండలంలో 117 కల్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే బోజ్జు మాట్లాడుతూ మహిళా సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం, అధికారులు నిత్యం మహిళా సంఘాలకు అందుబాటులో ఉంటూ అనేక స్వయం ఉపాధి కార్యక్రమాలు చేపడుతున్నాం అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఇటీవలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ గా మహిళా సంఘాలతో మీటింగ్ లో ఒకేసారి అనేక వివో బిల్డింగ్స్ ప్రారంభించాం అన్నారు. అటవీ శాఖ ఆద్వర్యంలో అడవి జంతువుల దాడిలో మృతి చెందిన కుటుంబానికి 10 లక్షల రూపాయలు చెక్కు అందజేశారు.

# సిద్ధిపేట జిల్లా నాగారం గ్రామంలో కుల బహిష్కరణ?

**- తమకు న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్ లో బాధితుని ఫిర్యాదు**



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మే 29 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం నాగారం గ్రామంలో ఓ కుటుంబాన్ని కుల బహిష్కరణ చేసిన సంఘటన సంచలనం సృష్టించింది. దీంతో బాధితులు హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ లో తమ కుటుంబాన్ని కుల బహిష్కరణ చేశారని విచారణ జరిపి న్యాయం చేయాలని గురువారం రోజున ఫిర్యాదు చేశాడు. ఈ సంఘటనపై వివరాల్లోకి వెళితే గతంలో బాధితులు ఆకుల బాలయ్యకు గ్రామస్తులకు గతంలో చెరువులో చేపల విషయంలో గొడవలు జరిగాయని ఆ గొడవలు కోర్టు పరిధిలో కొన్ని రోజులకు జాతీయ లోక్ పదాలతో ఇరు పక్షాల అంగీకారంతో కేసులు కూడా కొట్టివేయించబడ్డాయని తెలిపారు. కానీ గ్రామస్తుల మనుషులలో మాత్రం కక్షలు అలాగే ఉండిపోయాయి. రాజీ కుదిర్చిన లాభం లేకుండా పోయింది. దీంతో ఇటీవల కొందరు గ్రామ పెద్దలు ఆకుల బాలయ్యపై పాత కక్షలు పెంచుకొని ఆ కుటుంబాన్ని గ్రామం నుండి కుల బహిష్కరణ చేశారు ఎవరు మాట్లాడవద్దని పెళ్లిళ్లకు చావులకు వెళ్ళవద్దని వారి ఇంట్లో శుభకార్యాలకు వెళ్ళకూడదని ఎవరైనా వెళితే జరిమానాలు విధిస్తామని గ్రామస్తులకు పెద్ద మనుషులు ప్రకటించారు. ఇటీవల ఓ కుటుంబంలో యజమాని చనిపోవడంతో అంత్యక్రియలకు వెళ్లిన ఆకుల బాలయ్యకు రావద్దని చెప్పడంతో పాటు ఇక్కడి నుంచి వెళ్ళిపోవాలని కోరారని వాపోయాడు. పాత కక్షలు పెంచుకొని తమ కుటుంబాన్ని బహిష్కరించిన పెద్దమనుషులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని తమకు న్యాయం చేయాలని స్థానిక పోలీసులను వేడుకున్నాడు.

# విద్యాహక్కు చట్టప్రకారం ప్రైవేట్ పాఠశాలలు కనీస వసతులు కల్పిస్తున్నాయా?

**- కనీస వసతులపై సమాచారం అడిగితే సమాచార హక్కు చట్టం వర్తించదు అంటున్నారు**

**- అధికారులు కూడా చర్యలు తీసుకోవడంలో వెనకడుగు**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మే 29 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణములో పలు ప్రైవేట్ పాఠశాలు, కార్పొరేట్ పాఠశాలలు 12 వరకు ఉన్నాయి. వాటిలో నిబంధనల ప్రకారం కనీస వసతులు కల్పించాల్సిన ప్రైవేట్ పాఠశాలలు ఏలాంటి కనీస వసతులు లేకుండా ఇష్టారాజ్యంగా ప్రైవేట్ పాఠశాలలు నడుపుతున్నారని ఆరోపణలు బలంగా ఉన్నాయి?ఈ సందర్బంగా కనీసం ప్రైవేట్ పాఠశాలల్లో ఉండాల్సిన వసతులపై హుస్నాబాద్ మండల విద్యాధికారికి,సిద్దిపేట జిల్లా విద్యాధికారికి కొద్దిరోజుల క్రితం సమాచార హక్కు చట్టం కింద వసతులపై దరఖాస్తు రూపంలో విన్నపించుకున్నప్పటికీ కనీస సమాధానం కూడా ఇవ్వడం లేదు. మేము ప్రవేట్ పాఠశాలలు ప్రభుత్వ ఉద్యోగులము కాము ప్రభుత్వ సంస్థలు కావని మాకు సమాచార హక్కు చట్టం వర్తించదని ప్రైవేట్ పాఠశాలకు కోర్టు నుంచి స్టే ఆర్డర్ కూడా ఉందని అడిగిన సమాచారం ఇవ్వడానికి కూడా నిరాకరిస్తున్నారని అధికారులు తెలుపుతున్నారు. ఈ విషయములో సిద్దిపేట జిల్లా



విద్యాధికారికి విన్నపించుకున్నప్పటికీ ఎలాంటి సమాధానం ఇవ్వడం లేదు. కనీసం అధికారులు కూడా ప్రైవేట్ పాఠశాలలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ప్రవేట్ పాఠశాలల్లో ఫైర్ సర్వీస్ అవసరమా లేదా బస్సుల ఫిట్నెస్ గురించి డ్రైవర్ లైసెన్స్ ల గురించి ఒక్కో బస్సులో ఎంత మంది విద్యార్థులను తరలించాలి అనే నిబంధనల గురించి సిబ్బంది భోజన ఉపాధ్యాయులకు కనీస విద్యాఅర్హత ఏమిటి విద్యాహక్కు చట్ట ప్రకారం ఎంతమంది విద్యార్థులను ఉచిత విద్యను అందిస్తున్నారు లాంటి వివరములు కోరినప్పటికీ మేము సమాచార హక్కు చట్టం పరిధిలోకి రామని మాకు సమాచార హక్కు చట్టం వర్తించదని సమాధానం ఇస్తున్నారని అధికారులు తెలిపారు. సమాచారం తెప్పించాల్సిన అధికారులు కూడా విద్య ప్రైవేట్ పాఠశాలలకు వత్తాసు పలకడం శోచనీయం. ప్రవేట్ పాఠశాలలకు విద్యాహక్కు చట్టం,సమాచార హక్కు చట్టం వర్తిస్తుందా లేదా ప్రవేట్ పాఠశాలలో చదివే విద్యార్థులకు రేపటి రోజున జరగకూడని ప్రమాదాలు జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రవేట్ పాఠశాలలపై విద్యాహక్కు చట్టం ఏం చెబుతుంది నిబంధనలు పాటించని ప్రవేట్ పాఠశాలలపై ప్రభుత్వ ప్రకారం ఏ చర్యలు తీసుకోవాలి ప్రవేట్ పాఠశాలలో ఉండాల్సిన కనీస వసతులు ఉన్నాయా లేవా విచారించాలని ప్రవైట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.

# భూగర్భ జలాల పెంపు ఇంకుడు గుంతలతోనే సాధ్యం

కుల్కచర్ల, మే 29 (విజన్ ఆంధ్ర) : భూగర్భ జలాల పెంపు ఇంకుడు గుంతలతోనే సాధ్యం అవుతుందని కుల్కచర్ల ఎంపీడీవో రామకృష్ణ నాయక్, రాంరెడ్డిపల్లి సర్పంచి నర్సిములు యాదవ్ తెలిపారు. కుల్కచర్ల మండలం రాంరెడ్డి పల్లి గ్రామంలో వారు పర్యటించారు. గ్రామంలో ఇంకుడు గుంతలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మనం ఉపయోగించిన నీటిని వృధా చేయకుండా ఇంకుడు గుంతల్లోకి మళ్లించాలన్నారు. నీటిని ఒడిసి పట్టడం ద్వారా భూగర్భ జలాలను పెంచుకోవడానికి అవకాశం ఉందన్నారు. అందుకే ప్రజలు తమ ఇళ్ల దగ్గర ఒక ఇంకుడు గుంతను తప్పకుండా తవ్వించుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ కేశవులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్మెంట్ అనంతరం సీపీఎస్ ఉద్యోగులకు హెల్త్ పాలసీ వర్తింపజేయాలి

కుల్కచర్ల, మే 29 (విజన్ ఆంధ్ర) : రిటైర్మెంట్ అనంతరం సీపీఎస్ ఉద్యోగులకు (ఈహెచ్ఎస్) ఎంప్లాయిస్ హెల్త్ పాలసీ వర్తింపజేయాలని టీఎస్ సీపీఎస్ఈయూ రాష్ట్ర లిటరసీ సభ్యుడు మురహరినాథ్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటయ్య తెలిపారు. కుల్కచర్ల తహసీల్దార్ ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వం అమలు చేయబోతున్న ఈహెచ్ఎస్ పథకంలో సీపీఎస్ ఉద్యోగులకు రిటైర్మెంట్ అనంతరం వైద్య సదుపాయం కల్పించకపోవడం తీవ్ర అన్యాయం అన్నారు. వైద్య సదుపాయం కల్పించలేని పరిస్థితి ఉంటే ప్రతి నెల కోత విధిస్తున్న 1.5 మ్యాచింగ్ కాంట్రిబ్యూషన్ మొత్తాన్ని ఉద్యోగుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ డిమాండ్ ను పరిష్కరించకుంటే భారీ ఎత్తున ఉద్యమిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్ఐ రవికుమార్, టీఎస్ సీపీఎస్ఈయూ సభ్యులు వెంకటయ్య, పీఆర్టీయూ ప్రధాన కార్యదర్శి బస్వరాజు, సంతోష్, స్వప్న, రమాదేవి, శ్రీనయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలం దృష్ట్యా మెయిన్ డ్రైనేజీల శుభ్రతకు ప్రత్యేక చర్యలు

### చైర్‌పర్సన్ సామినేని సుజాత ఆదేశాలతో పూడిక తొలగింపు పనులు ప్రారంభం

మధిర,మే29(విజన్ఆంధ్ర)మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత ఆదేశాలతో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పట్టణంలోని మెయిన్ డ్రైనేజీల పూడిక తొలగింపు పనులు వేగవంతంగా చేపట్టారు. ఇందుకోసం రాజమండ్రి నుండి ప్రత్యేక కార్మికులను తీసుకువచ్చి శుక్రవారం 11వ వార్డులో డ్రైనేజీ శుభ్రపరిచే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని 11వ వార్డ్ కౌన్సిలర్ గద్దల మాధురితో కలిసి చైర్‌పర్సన్ పర్యవేక్షించారు. వర్షపు నీరు సాఫీగా వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని, పారిశుధ్యంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా పట్టణంలోని ప్రధాన డ్రైనేజీ కాలువల్లో పేరుకుపోయిన పూడికను త్వరితగతిన తొలగించి శుభ్రపరచాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డ్ కౌన్సిలర్ గద్దల మాధురి, 12వ వార్డ్ కౌన్సిలర్ మోదుగు నాగలక్ష్మి, గద్దల నాని, మోదుగు బాబు, రాజా తదితరులు పాల్గొన్నారు.







# ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ

పెద్ద శంకరంపేట్: మే 29: విజన్ ఆంధ్ర:తెలంగాణ ప్రభుత్వము జిల్లా కలెక్టర్ జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశానుసారము పెద్ద శంకరపేట్ మండలంలో మండల టాస్కోఫోర్స్ టీం ఎరువుల దుకాణాలను మన గ్రోమోర్, జగదాంబ,ఇతర ఎరువుల,దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు దీనిలో భాగంగా మండల తహసిల్దార్ ప్రభుదాస్, ఏఎస్ఐ సంగమేశ్వర్, వ్యవసాయ అధికారి నాగం కృష్ణ, తనిఖీ చేసి తప్పకుండా ఎరువుల దుకాణాల లైసెన్సులు కలిగి ఉండాలని లైసెన్సుల చివరి తేదీ రాకముందే రెన్యువల్ చేసుకోవాలని హెచ్చరించారు. ఎరువులు పక్కదారి పట్టకుండా రైతులకు సరైన క్రమంలో అమ్మకాలు జరపాలని సూచించారు. ఎరువుల సరుకు నిలువ( స్టాక్) రిజిస్టర్లు యూరియా డి ఏ పి కాంప్లెక్స్ పొటాష్ తదితర ఎరువుల రిజిస్టర్లు తేదీ వారిగా తప్పకుండా నమోదు చేయాలని అలాగే ఈపాస్ మెషిన్ లో స్టాక్ ఎప్పటికప్పుడు క్లియరెన్స్ చేయాలని తహసిల్దార్ ప్రభుదాస్ తెలిపారు. ఎలాంటి బ్లాక్ మార్కెటింగ్ ఎరువుల అధిక ధరలకు విక్రయించడం జరిగినచో ఎసెన్షియల్ కమోడిటీ యాక్ట్ ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ ప్రకారము వారిపై చట్టరీత్యా కేసులు నమోదు చేస్తామనీ ఏఎస్ఐ సంగమేశ్వర్, తెలిపారు. స్టాక్ బోర్డులో ఎప్పటికప్పుడు వివరాలు పొందుపరచాలని హెచ్చరించారు. రైతులకు యూరియా సరఫరా లో బిల్లులు తప్పనిసరిగా రైతులకు ఇవ్వాలని తెలిపారు యూరియా డిఏపి కాంప్లెక్స్ పొటాష్ ఎరువులు సరైన విధానంలో గాలి వెలుతురు సక్రమంగా ఉన్న గోడౌన్లలో నిల్వ ఉంచి వాటి నాణ్యత పాడవకుండా చూసి రైతులకు సరఫరా చేయాలని మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రభుదాస్, ఏఎస్ఐ సంగమేశ్వర్, వ్యవసాయ అధికారి నాగం కృష్ణ, పాల్గొన్నారు.

# మహిళ సంఘాలకు బ్యాంకు చెక్కుల పంపిణీ

జన్నారం, మే 29 (విజన్ ఆంధ్ర) : మహిళ సంఘా లకు బ్యాంకు చెక్కులను పంపిణి చేశారు. 99 రో జుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్ర వారంరోజున జన్నారం మండలకేంద్రంలోని వసుంధర మండల సమాఖ్య కార్యాలయంలో మహిళా వారోత్సవాల సందర్భంగా మహిళ సంఘాలకు 10 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు, ప్యాడి కమిషన్ 8 లక్షలు ర్యామ్ ల్యాంబ్ 4 లక్షలు, పీఎంఎఫ్ ఎం ఈ 2 లక్షల చెక్కులను మార్కెట్ కమిటీ చైర్మన్ దు గ్గం లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షులు అజ్మీరా నందునాయక్ ల చేతుల మీదుగా పంపిణీ చేశా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించే దుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అన్నారు. వాటిని మహిళలు సద్విని యోగం చేసు కుని అప్పు తీసుకునే స్థానం నుండి అప్పు ఇచ్చే స్థాయికి అంచెలంచెలుగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో



తహసీల్దార్ బక్కయ్య, ఎంపిడిఒ ఉమర్ షరీఫ్, ఏపీఎం లతిత కుమారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముజఫర్ ఆలీ, గుర్రం మోహన్ రెడ్డి, దుమల్ల రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బీనవేని రాజన్న, సత్తన్న, శంకర్, ప్రవీణ్, మండల సమాఖ్య అధ్యక్షులు వరలక్ష్మి, నందిని, పుష్పలత, ఎంఎస్ సిబ్బంది, సిసిలు, గ్రామ సంఘ అధ్యక్షులు తదిత రులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట కోదండ రామాలయాన్ని దర్శించుకున్న.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ శ్రీ ఆలపాటి సురేశ్ కుమార్.



ఒంటిమిట్ట,మే 29 (విజన్ ఆంధ్ర)రాష్ట్ర సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ శ్రీ ఆలపాటి సురేశ్ కుమార్ కడప జిల్లాలో సుప్రసిద్ధమైన ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయాన్ని సందర్శించారు.

జిల్లాలో రెండు రోజుల పర్యటన నిమిత్తం శుక్రవారం కడపకు విచ్చేసిన రాష్ట్ర సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ శ్రీ ఆలపాటి సురేశ్ కుమార్.పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు ఈ అందులో భాగంగా.శుక్రవారం మధ్యాహ్నం ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామ స్వామి ఆలయాన్ని సందర్శించి. ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికి, అనంతరం ఆలయ రంగ మండపంలో ఆలయ సత్కారాలు, తీర్థ ప్రసాదాలు అందించి కోదండరామాలయ చారిత్రక వైభవాన్ని, ప్రాశస్త్యాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట సమాచార పౌర సంబంధాల శాఖ ఎడి బి. పద్మజ, జర్నలిస్టు యూనియన్ నాయకులు, స్థానిక జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# గిన్నిస్ రికార్డు సాధించిన సింగరేణి కార్మికుడు మంతెన భాస్కర్

బెల్లంపల్లి మే 29 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి: పట్టణంలోని నెంబర్–2 ఇంక్లైన్ బస్తీకి చెందిన సింగరేణి కార్మికుడు మంతెన భాస్కర్ గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించి పట్టణానికి గర్వకారణంగా నిలిచారు. ప్రస్తుతం శాంతిఖని గనిలో ఎలక్ట్రీషియన్‌గా విధులు నిర్వహిస్తున్న భాస్కర్, కీబోర్డు వాయిద్యంలో ప్రతిభ కనబరిచి ఈ ఘనతను అందుకున్నారు.

గత ఫిబ్రవరి 2న హైదరాబాద్‌లోని జొరాస్ట్రియన్ క్లబ్‌లో హల్లెల్ మ్యూజిక్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంగీత కార్యక్రమంలో 22 దేశాలకు చెందిన సుమారు 2000 మంది కీబోర్డు కళాకారులు ఏకకాలంలో ప్రదర్శన ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని గిన్నిస్ బుక్ ప్రతినిధులు పర్యవేక్షించగా, ప్రతిభ కనబరిచిన వారిలో మంతెన భాస్కర్ ఎంపిక కావడం విశేషం.

ఈ నెల 29న గచ్చిబౌలిలోని విక్టరీ ఆడిటోరియంలో జరిగిన “గిన్నిస్ అచీవర్స్ మీట్” కార్యక్రమంలో హల్లెల్ మ్యూజిక్ స్కూల్ వ్యవస్థాపకుడు అగస్టిన్ దండంగి చేతుల మీదుగా భాస్కర్‌కు గిన్నిస్ వరల్డ్ రికార్డు సర్టిఫికెట్, మెడల్ అందజేశారు.

చిన్న వయసులోనే తండ్రి గని ప్రమాదంలో మృతి చెందారు, అయినా భాస్కర్, కుటుంబ కష్టాలను ఎదుర్కొంటూ చదువుకొని 2018లో సింగరేణిలో ఎలక్ట్రీషియన్ ఉద్యోగం సాధించారు. చిన్నప్పటినుండి




సంగీతంపై ఆసక్తితో కీబోర్డు సాధన చేస్తూ నేడు గిన్నిస్ రికార్డు స్థాయికి అందుకోవడంతో .భాస్కర్ కుటుంబ సభ్యులు, సింగరేణి అధికారులు, తోటి కార్మికులు, యూనియన్ నాయకులు, మిత్రులు భాస్కర్ కు అభినందనలు తెలుపుతున్నారు

# టేక్మాల్ మండల కేంద్రంలో ఫర్టిలైజర్లు తనిఖీ

**- నకిలీ విత్తనాలను అమ్మితే చర్యలు తప్పనిసరిలి**

**- వ్యవసాయ అధికారి రాంప్రసాద్**

టేక్మాల్ మే 29: విజన్ ఆంధ్ర టేక్మాల్ రైతు సేవ కేంద్రం, రైతు ఆగ్రోస్ కేంద్రాలను వ్యవసాయాధికారి రాంప్రసాద్ సమక్షంలో తహసిల్దార్ తులసీరామ్, ఎస్సై అరవింద్ కుమార్ ఫర్టిలైజర్లను తనిఖీ చేశారు. ఫర్టిలైజర్లలో పలు రికార్డులను తనిఖీ చేసి సూచనలు అందించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. కచ్చితంగా నిర్వాహకులు స్టాక్ బోర్డును తూచా తప్పక పెట్టాలన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే షాప్ సీజ్ చేస్తామని హెచ్చరించారు. నిబంధనల మేరకు షాపు నిర్వాహణ పత్రాలు సరిగ్గా ఉండాలని సూచించారు యూరియా ఆన్లైన్ ఓపెన్ అయిన తర్వాత నిబంధనలకు లోబడి పంపిణీ చేయాలన్నారు

**బతుకమ్మ ఆడుతూ**

# నిరసన తెలిపిన వీఓఏలు

**- 12వ రోజుకు చేరిన వీఓఏల సమ్మె.**

కుల్కచర్ల, మే 29 ( విజన్ ఆంధ్ర): బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... ప్రభుత్వానికి నీవన్నా చెప్పవమ్మా ఉయ్యాలో...అంటూ కుల్కచర్ల మండల కేంద్రంలో వీఓఏలు బతుకమ్మ ఆడుతూ నిరసన తెలిపారు. తమ డిమాండ్లు నెరవేర్చాలని వీఓఏలు చేపట్టిన సమ్మె 12వ రోజుకు చేరింది. వీఓఏల సంఘం మండల అధ్యక్షురాలు లక్ష్మీ మాట్లాడుతూ... తాము గత 12 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఇన్ని రోజులుగా నిరసనలు తెలుపుతున్నా ప్రభుత్వానికి చీమైనా కుట్టినట్లు అనిపించడం లేదని హెద్దేవా చేశారు. తాము న్యాయమైన డిమాండ్లను అడుగుతున్నామని వాటిని నెరవేర్చేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో వీవోఏలు కల్పన, మహేశ్వరి, శశిత, వెంకటేశ్వరి, లక్ష్మి, సునీత, శివరాములు, మల్లేష్, నర్సిములు, తదితరులు పాల్గొన్నారు.



# ఐకెపి మహిళా సంఘ భవనానికి శంకుస్థాపన

యాదాద్రి మే 29 వలిగొండ (విజన్ ఆంధ్ర) మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామంలో ఐకెపి మహిళా సంఘ భవన నిర్మాణానికి ప్రభుత్వం మంజూరు చేసిన రూ 10 లక్షల నిధులతో చేపట్టనున్న పనులకు గ్రామ సర్పంచ్ రాపోలు గోపి పాలక వర్గ సభ్యులు మహిళా సంఘం సభ్యులు గ్రామ పెద్దలతో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మహిళలకు సమావేశాలు నిర్వహించుకునేందుకు సౌకర్యవంతమైన భవనం అందుబాటులోకి రానుందని తెలిపారు నిధులు మంజూరు చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రావుల ధనమ్మ పద్మరెడ్డి. సిసి బుంగబాబు.గ్రామపంచాయతీ.కార్యదర్శి అపర్ణ వార్డ్ మెంబర్లు బాలగోని నరసింహ రాపోలు మల్లేశం కొనపురి శ్రీశైలం దంతూరి జ్యోతి పరమేష్.సింగిల్ విండో మాజీ డైరెక్టర్ కొమిరెల్లి సంజీవరెడ్డి మాజీ ఉపసర్పంచులు బంధారపు లింగస్వామి.పాలోజు రాజయ్య.బాలగోని మల్లయ్య. గ్రామ నాయకులు గోద అచ్చయ్య గౌడ్.దాసరి శ్రీను కొనపురి స్వామి మహిళా సంఘం అధ్యక్షులు రాపోలు రాజమణి.బాలగోని పద్మ. పాలోజు నీరజ.రాపోలు చంద్రమ్మ.రాపోలు సునీత. రాపోలు భాగ్యలక్ష్మి.తదితరులు పాల్గొన్నారు

# కొండగట్టు అంజన్న ముడుపుల వేలం దేవస్థానానికి భారీ ఆదాయం

మల్యాల, మే 29 (విజన్ ఆంధ్ర): జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఇటీవల నిర్వహించిన పెద్ద జయంతి ఉత్సవాల సందర్భంగా భక్తులు సమర్పించిన ముడుపుల వేలం ప్రక్రియ శుక్రవారం ఘనంగా ముగిసింది. భక్తులు స్వామివారికి సమర్పించిన ముడుపులను విప్పగా వచ్చిన మాలలు, బియ్యం, కొబ్బరికాయలు, ఎండు కూడకలను ఈరోజు ఈఓ కార్యాలయంలో అధికారుల సమక్షంలో బహిరంగంగా వేలం వేశారు. ఈ వేలం ద్వారా దేవస్థానానికి గణనీయమైన ఆదాయం లభించిందని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులు సమర్పించిన మాలలను వనం అంజి అనే వ్యాపారి అత్యధికంగా రూ. 5 లక్షల 90 వేలకు దక్కించుకున్నారు. వరంగల్‌కు చెందిన పి. ప్రభాకర్ రూ. 51 వేలకు కొబ్బరికాయల వేలం పాటను పాడుకున్నారు.జగిత్యాలకు చెందిన శ్రీ వెంకటేశ్వర ట్రేడర్స్ కిలోకు రూ. 15 చొప్పున బియ్యాన్ని కైవసం చేసుకున్నారు.పుత్తూరి సమ్మయ్య కిలోకు రూ. 95 చొప్పున ఎండు కూడకలను దక్కించుకొన్నారు.?పెద్ద జయంతి ఉత్సవాల ముడుపులకు



వ్యాపారుల నుండి భారీ స్థాయిలో స్పందన లభించడంతో దేవస్థానానికి మంచి ఆదాయం సమకూరిందని ఆలయ ఈఓ ఎస్. అంజనారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

ఈ వేలం పాటల నిర్వహణ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రాజమౌళి, ఆలయ సూపరింటెండెంట్ సునీల్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ మరియు దేవస్థాన సిబ్బంది, వ్యాపారులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి నేడు పాలాభిషేకం

**- డేంజర్ జోన్ సమస్యను పరిష్కరించినందుకు**

**తాడిచెర్ల ప్రజల కృతజ్ఞత ర్యాలీ**

మల్హర్, మే 29 (విజన్ ఆంధ్ర) : తాడిచెర్ల ఓసీపీ డేంజర్ జోన్ నివాసాల సేకరణకు నిధులు మంజూరు చేయించి, తమ దీర్ఘకాలిక సమస్యను పరిష్కరించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు కృతజ్ఞతగా నేడు (శనివారం) ఉదయం 7:30 గంటలకు భూనిర్వాసితుల పక్షాన భారీ ర్యాలీ, పాలాభిషేకం నిర్వహించనున్నారు. ఉదయం కొత్తపల్లె ఎస్సీ కాలనీ నుండి ప్రారంభమయ్యే ఈ ర్యాలీ మన్నెపువాడ, గౌండ్లవాడ, రామిడివాడ మీదుగా పాత బస్ స్టాండ్ వరకు కొనసాగుతుందని, అక్కడ మంత్రి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకోనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తాడిచెర్ల డేంజర్ జోన్ పరిధిలోని ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఈ కృతజ్ఞత ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని తాడిచెర్ల-కాపురం టీఎస్ జెన్కో భూనిర్వాసితుల కమిటీ, గ్రామ పాలకవర్గం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

# వనరుల దోపిడీకొరకే డీసిల్టింగ్

**-డీసిల్టింగ్ విధానం రద్దు చేయాలని ప్రధాన రహదారి పై ధర్నా**

వెంకటాపురం, మే29 (విజన్ ఆంధ్ర ) : డీసిల్టింగ్ పేరుతో గోదావరి నది గర్భాన్ని ఇస్తారాజ్యంగా భారీ యంత్రాలతో నదీ పర్యావరణ వ్యవస్థను పూర్తిగా నాశనం చేసి ఏజెన్సీ నరులను బడా బాబులకు దారా దత్తశీ చేసేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన డీసిల్టింగ్ విధానం రద్దు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్ డిమాండ్ చేశారు. డీసిల్టింగ్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని భద్రాచలం - పేరూరు రాష్ట్రీయ రహదారిపై సిపిఐ ఎం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన రాస్తారోకోకు తెలుగుదేశం, ప్రజా సంఘాలు మద్దతు ప్రకటించాయి. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారి రవికుమార్ మాట్లాడుతూ... ములుగు జిల్లా ఏజెన్సీలో గోదావరి నదిలో ఇసుకను బడా బాబులకు దోచి పెట్టేందుకు సీతారామ ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ పేరుతో డీసిల్టు విధానం ప్రవేశపెట్టి సర్వే చేపట్టిందన్నారు. పర్యావరణ అనుమతులు లేవంటూ కోర్టునిలుపుదల చేసిన సీతారామ ప్రాజెక్టు పేరుతో ఏజెన్సీ మండలాల్లో గోదావరి నదిలో డీసిల్టు విధానానికి అధికారులు సర్వే చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అనుమతుల ముసుగులో భారీ యంత్రాలతో గోదావరి నది నుంచి విచ్చలవిడిగా ఇసుకను తరలించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారన్నారు. గోదావరి నదీ నదీ పరివాహక ప్రాంతాన్ని దెబ్బతీస్తున్న డీసిల్టింగ్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలన్నారు. పోలవరం బ్యాక్ వాటర్ తో పెద్ద ఎత్తున ఏజెన్సీలో నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు. డీసిల్టేషన్ పేరుతో భారీ యంత్రాలను రంగంలో తీసుకువచ్చి లక్షల కోట్ల ఇసుకను తరలించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. పర్యావరణ విధ్వంసానికి వ్యతిరేకంగా ఈ ప్రాంతాన్ని కాపాడుకోవాలన్నారు. గోదావరి నది ధర్మాన్ని చీల్చి విధ్వంసానికి పాల్పడుతున్న బడా కాంట్రాక్టర్ల నేరాలను ప్రతిగడించాలన్నారు. డీసిల్టేషన్ పేరుతో భారీ యంత్రాలను రంగంలోకి తీసుకువచ్చి లక్షల కోట్ల ఇసుకను తరలించే ప్రయత్నం చేస్తుందన్నారు. గోదావరి ధ్వంసం చేయకుండా పర్యావరణానికి నష్టం వాటిల్లకుండా ఇసుకను తరలించే పద్ధతి కాకుండా పర్యావరణాన్ని దెబ్బతీయని పద్ధతుల్లో ఇసుక రవాణా జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఏజెన్సీ ప్రజల ఉపాధికి నష్టం కలగకుండా స్థానికంగా రిజిస్ట్రేషన్ అయిన గిరిజన సొసైటీలకు మాత్రమే ఇసుక తరలింపు తవ్వకాలు కేటాయించాలన్నారు. ఏజెన్సీ గిరిజన చట్టమైన పేసా చట్టాన్ని కేంద్రంలోని నరేంద్ర మోడీ, రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు గౌరవించాలన్నారు. షెడ్యూల్లో గిరిజన చట్టాలను పర్యావరణాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. స్థానిక సొసైటీలను నిర్వీర్యం చేసి బడా కాంట్రాక్టర్లను తీసుకువచ్చి భారీ విధ్వంసానికి పాల్పడే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఓ పక్క కర్రెగుట్టలు స్వాధీనం చేసుకొని అడవి మొత్తాన్ని ప్రైవేటు పరం చేశారని ఎద్దేవా చేశారు. గోదావరి నదిని విచ్చిన్నం చేసి డిసిల్టేషన్ పేరుతో గిరిజన సాగుములను ధ్వంసం చేసే ప్రయత్నం విరమించుకోవాలన్నారు. విధ్వంసకర పద్ధతిలో గోదావరి నదిలో డీసిల్టేషన్ నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. నేషనల్ గ్రీన్ టీబ్యూనల్ ఆదేశాలను గౌరవించాలన్నారు. ములుగు ఏజెన్సీలో డీజిల్టేషన్ విధానం రద్దు చేయకపోతే కలిసివచ్చే పార్టీలు, ప్రజా సంఘాలతో భారీ ఉద్యమం చేపట్టినట్లు హెచ్చరించారు. ఈ ఆందోళనలో కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రత్నం రాజేందర్, దావుద్, పొదిళ్ల చిట్టిబాబు, సిపిఎం మండల కార్యదర్శి గ్యానం వాసు మండల నాయకులు చిట్టెం ఆదినారాయణ, కుమ్మరి శీను, తెలుగుదేశం పార్టీ నాయకులు లక్ష్మణరావు, పట్టాభి, సాంబం తదితరులు పాల్గొన్నారు

# బెల్లంపల్లిలో మహిళా సంఘాలకు రూ.8.11 కోట్ల రుణాల పంపిణీ



బెల్లంపల్లి మే 29 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మండలంలో మహిళా వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆదేశాల మేరకు మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా బెల్లంపల్లి మండల పరిషత్ కార్యాలయంలో స్వయం సహాయక సంఘ సభ్యులకు రుణాల పంపిణీ చేపట్టారు. మండలంలోని 71 సంఘాలకు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ద్వారా రూ.8 కోట్ల 11 లక్షల 25 వేల రుణాలను అందజేశారు.

అదేవిధంగా ఎన్ఆర్ఎల్ఎం పథకం కింద మేకల పెంపకానికి రూ.4 లక్షలు మంజూరు చేశారు. వరి ధాన్యం కొనుగోలు చేసిన గ్రామ సంఘాలకు సేవా రుసుముగా రూ.1,18,119 చెక్కులను పంపిణీ చేశారు.

మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. అలాగే గ్రామ సంఘాల భవనాల నిర్మాణంలో సహకరించిన సర్పంచులను సన్మానించారు. మండలంలో ఉత్తమంగా పనిచేసిన గ్రామ సంఘాల బాధ్యులు, లఖపతి దీదీ సభ్యులను ఘనంగా అభినందించారు.

కార్యక్రమంలో ఎంపీడీవో మహేందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కార్కూరి రామచందర్ ,టీపీసీసీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, సర్పంచులు పెద్దనపల్లి, తాళ్లగురజాల, దుగునపల్లి, లంబాడి తండా, సోమగూడెం, ఆకనపల్లి ,ఉపసర్పంచులు బత్తిని రవి, ఏపీఎం విజయలక్ష్మి, మండల సమాఖ్య సభ్యులు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబుకు తాడిచెర్ల భూనిర్వాసితుల కృతజ్ఞతలు

## సమస్యల పరిష్కారానికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి



మల్హర్, మే 29 (విజన్ ఆంధ్ర) : మండల కేంద్రమైన తాడిచెర్ల ఓసిపి డేంజర్ జోన్‌లోని గృహాల సేకరణ కోసం రూ. 261 కోట్లు మంజూరు చేయించి, భూ నిర్వాసితుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు తాడిచెర్ల భూ నిర్వాసితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం కాటారం మండలంలోని మంత్రి స్వగ్రామం ధన్వాడలో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భూనిర్వాసితులు మాట్లాడుతూ.. తాడిచెర్ల నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను మంత్రి శ్రీధర్ బాబు నిలబెట్టుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. అనేక సంవత్సరాలుగా తాడిచెర్ల ఓసీపీ దుమ్ము, ధూళితో నరకం చూస్తున్న తమకు, మాట ఇచ్చిన ప్రకారం నిధులు మంజూరు చేయించి న్యాయం చేసినందుకు మంత్రికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పట్ల ఆయనకున్న నిబద్ధతకు ఈ నిధుల విడుదలే నిదర్శనమని కొనియాడారు. ఈ కృతజ్ఞతా కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, తాడిచెర్ల భూనిర్వాసితుల సంఘం అధ్యక్షులు దండు రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బడితల రాజయ్య, మాజీ సర్పంచ్ దన్నపనేని అశోక్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఇందారపు చంద్రయ్య, భూ నిర్వాసితుల ఆర్గనైజింగ్ సెక్రటరీ తాంద్ర మల్లేష్, పైడాకుల బిక్షపతి, తాడిచెర్ల వార్డు సభ్యులు తిర్రి అశోక్, వొన్న తిరుపతిరావు, నాయకులు ఇందారపు శివ, రావుల ఆంజనేయులు, దన్నపనేని సురేష్ రావు, పైడాకుల సమ్మయ్య, ఇందారపు ప్రభాకర్, బీర్నేని దుర్గ ప్రసాద్, ఆకుల రాకేష్, మమత, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఫోరం సదస్సును విజయవంతం చేయండి

**-టియూఎఫ్ జిల్లా అధ్యక్షులు గట్టయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్**

**- ముఖ్య అతిథులుగా హాజరుకానున్న 'కేకే కమిటీ' సభ్యులు**

**-మే 31న బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో సమావేశం**

మల్హర్.మే 29 విజన్ ఆంధ్ర : ఈ నెల 31న ఆదివారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో మధ్యాహ్నం 1 గంటకు నిర్వహించనున్న "తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రతినిధుల సదస్సు"ను విజయవంతం చేయాలని భూపాలపల్లి జిల్లా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్ లు పిలుపునిచ్చారు. శుక్రవారం వారు ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ప్రభుత్వం నియమించిన 'కేకే కమిటీ' సభ్యులు హాజరుకానున్నట్లు వారు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియ కోసం జీవో నెంబర్ 679 విడుదల చేసి, ప్రత్యేకంగా 'కేకే కమిటీ'ని ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు, రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలో ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను ప్రభుత్వం మరింత వేగవంతం చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరినీ గుర్తించి తగిన విధంగా ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఫోరం పరిధిలోని 33 జిల్లాల్లో పదవీ బాధ్యతలు తీసుకున్న ఉద్యమకారులు, ఉద్యమ మహిళలు, జిల్లా, మండల స్థాయిల్లోని ముఖ్య నేతలు అందరూ పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# దేశంలోనే మొట్ట మొదటి సారిగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ బాధితులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు

## దేశంలోనే మొట్ట మొదటి సారిగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ బాధితులకు డబుల్ బెడ్ రూం ఇళు

## ..: అదనపు కలెక్టర్ ఫైజాన్ మహమ్మద్,

మేడ్చల్ , మల్కాజిగిరి జిల్లా,మే29,(విజన్ ఆంధ్ర ప్రతినిధి):దేశంలోనే మొట్ట మొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసులలో బాధితులకు 2 బిహెచ్ కె ఇల్లు కేటాయించి అందించే నిర్ణయం తీసుకోవడం గర్వకారణమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశానికి ఎస్సీ, ఎస్టీ కమీషన్ సభ్యులతో కలిసి అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్,విజయేందర్ రెడ్డి లు హాజరైనారు. ఈసందర్భంగా అదనపుకలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెల 25వ తేదిన తహాసీల్దార్లు తప్పనిసరిగా సివిల్ రైట్స్ డే సమావేశాన్ని నిర్వహించాలన్నారు. సివిల్ రైట్స్ డే కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని ఆదేశించారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసులకు సంబంధించి కుల ధృవీకరణ పత్రాలను త్వరితగతిన జారీ చేయాలన్నారు. పోలీసు శాఖ వారు పెండింగ్ కేసుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని తద్వారా కమీషన్ వారికి పురోగతి కనిపిస్తుందన్నారు. మన జిల్లాలో ఒకరే పిపి ఉండడం వల్ల వారి అభిప్రాయానికి ఎక్కువ సమయం పడుతుందని మరొక పిపిని నిర్ణయించడానికి కమీషన్ వారు డివిఎంసి కమిటీ ద్వారా తగిన చొరవ తీసుకోవాలని అదనపు కలెక్టర్ కోరారు. తప్పనిసరిగా మూడు నెలలకొకసారి డివిజన్ స్థాయిలో నిర్వహించి పెండింగ్ కేసులను క్లియర్ చేయాలన్నారు. సఫాయి కర్మచారిల గురించి ప్రత్యేకంగా ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. సఫాయి కర్మచారిలకు అందించే పిపిఈ కిట్, ప్రొటెక్టివ్ కిట్లను క్రమం తప్పకుండా అందించేందుకు మున్సిపల్ కమీషనర్లు, జోనల్ కమీషనర్లకు కలెక్టర్ ద్వారా లేఖలు అందజేస్తామన్నారు. ప్రైవేట్ స్కూళ్లలో 25 శాతంరిజర్వేషన్ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిఈఓ ను ఆదేశించారు. అంతకు ముందుగా గతంలో నిర్వహించిన డివిఎంసి సమావేశంలోని మినిట్స్ ప్రకారం పెండింగ్ కేసుల వివరాలను పోలీసు,రెవెన్యూ, సంక్షేమ శాఖల అధికారులతో సమీక్షించారు. ఎస్సీ ఎస్టీ కమీషన్ సభ్యులు జిల్లా శంకర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టి కమీషన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాను దత్తత తీసుకుందని తెలిపారు. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసులలో బాధితులకు త్వరితగతిన న్యాయం చేకూరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని బాధిత కుటుంబాలకు నష్ట పరిహారం వెంటనే అందించేలా చర్యలు తీసుకోవలన్నారు. ఈ కేసులలో కుల ధృవీకరణ పత్రాల జారీలో జాప్యం లేకుండా చూడాలన్నారు. కేసుల పెండింగ్,పురోగతి పై పోలీసు శాఖల అధికారులతో వివరాలు అడిగి తెలుసుకొని పెండింగ్ కేసులకు కారణాలు అడిగి తెలుసుకున్నారు. క్లిష్టమైన సమస్యలు ఉన్నట్లయితే కమీషన్ దృష్టికి తీసుకువస్తే తమ వంతు సహకారం అందించి ఉన్నతాధికారులతో చర్చించి పరిష్కరిస్తామన్నారు. ఇటీవల అల్లాపూర్లలో జరిగిన శ్రీరామ నవమి కళ్యాణకార్యక్రమంలో కొందరు దళితులకు ఆలయ ప్రవేశం కల్పించకపోవడం వంటి సంఘటనలు జరిగాయని,కమీషన్ హాజరై ఇరువర్గాల ప్రజలతో మాట్లాడి ఒకరినొకరు గౌరవించుకొని పండుగలు సంప్రదాయ పద్ధతిలో జరుపుకోవాలని నిర్ణయించి, ముగ్గురి పై నమోదు చేసిన అట్రాసిటీ కేసులను కూడా వెనక్కు తీసుకునేలా చేసామని ఇందులో పోలీసు వారి పాత్ర ప్రధానమైనదన్నారు. ప్రభుత్వం చేపట్టే పౌరహక్కుల రక్షణ చట్టం (ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్) -- పీసీఆర్), అట్రాసిటీ నివారణ చట్టం (ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీ -- పీవోఏ) చట్టాలను ఖచ్చితంగా అమలయ్యేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అందుకే సివిల్ రైట్ డేను ప్రత్యేకంగా నిర్వహించి అమలు జరిగేలా చూడాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై విచారణ చర్యలను వేగవంతం చేసి సకాలంలో బాధితులకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. దీంతో పాటు అధికారులు ఎఫ్ఐఆర్ కేసులు నమోదు అయిన వెంటనే విచారణ దశలో ఉన్న బాధితులకు నిబంధనల మేరకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈరోజు జరిగిన సమావేశ మినిట్స్ ను తదుపరి నిర్వహించే సమావేశానికి పోలీసులు, వివిధ శాఖల అధికారులు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బాధితులకు 2 బిహెచ్ కె ఇళ్లతోపాటు అదనంగా ఉపాధి, పెన్షన్ కూడా అందించేందుకు రెవెన్యూ శాఖ అధికారులు సహకరించాలన్నారు. డివిఎంసి సభ్యులు తమ దృష్టికి వచ్చిన ఎస్సీ ఎస్టీల సమస్యలను తెలుపగా అదనపు కలెక్టర్ స్పందిస్తూ సంబంధిత శాఖల అధికారులకు తగు సూచనలు జారీ చేసారు. ఈసమావేశంలో ఎస్సీ,ఎస్టీ కమీషన్ సభ్యులు,

రాంబాబు నాయక్,డివిఎంసి సభ్యులు,

డిఆర్ఓ మాలతి,

ఆర్డిఓలు రాజేష్ కుమార్, శ్యాంప్రకాష్,పోలీసు ఉన్నత అధికారులు,వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్‌లో కాంగ్రెస్ బలోపేతంపై దృష్టి

**గ్రామ, మండల కమిటీలను పటిష్ఠం చేయాలని**
**కార్యకర్తలకు కూన శ్రీశైలం గౌడ్ పిలుపు**
**ఓటర్ల జాబితా సవరణలో అప్రమత్తంగా ఉండాలని సూచన**



కుత్బుల్లాపూర్, మే 29 (విజన్ ఆంధ్ర): కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్తగా నియమితులైన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ హుజూరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం స్థానిక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ ఆధ్వర్యంలో ఆయన కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ హుజూరాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ కమిటీలు, మండల కమిటీలను పటిష్ఠం చేసి పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. త్వరలో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టనున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సా×=) కార్యక్రమంపై అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు, నకిలీ ఓట్ల తొలగింపునకు బూత్ స్థాయిలో కాంగ్రెస్ కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు తప్పనిసరిగా ఓటరు హక్కు నమోదు చేసుకునేలా చైతన్యం కల్పించాలని పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ప్రజా సమస్యలపై పార్టీ నాయకులు ఎప్పటికప్పుడు స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించేలా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో హుజూరాబాద్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ సుహాసిని, వైస్ చైర్‌పర్సన్ అంజలి, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బెల్లంపల్లి అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

**- సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మున్సిపల్ చైర్‌పర్సన్**

బెల్లంపల్లి, మే 29 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని శుక్రవారం ఎమ్మెల్యే గడ్డం వినోద్‌తో కలిసి బెల్లంపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి-రమేష్ బాబు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందచేశారు. మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన ప్రత్యేక నిధులు కేటాయించాలని సీఎంను కోరారు. మౌలిక వసతులు , అభివృద్ధి పనులు పట్టణంలో నెలకొన్న పలు సమస్యలు, ముఖ్యమంత్రికి వివరించారు. బెల్లంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి, మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన నిధులు త్వరలో మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ దావస్వాతి తెలిపారు.

## మహిళా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



కుల్కచర్ల, మే 29 (విజన్ ఆంధ్ర) : మహిళా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్ తెలిపారు. మండల కేంద్రమైన కుల్కచర్లలో మహిళా సంఘాలకు రూ.2 కోట్ల 80 లక్షల రూపాయల విలువైన రుణాల చెక్కులను అందించారు. వారు మాట్లాడుతూ... మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలను రాష్ట్ర ప్రభుత్వం అందించడం జరుగుతుందన్నారు. మహిళలు రుణాలు తీసుకుని ఆర్థిక ప్రగతిని సాధించాలన్నారు. మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. కార్యక్రమంలో కుల్కచర్ల సర్పంచి అంజిలయ్య, ఎంపీడీవో రామకృష్ణ నాయక్, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మగ్ధుంపూర్‌లో ముందస్తు బడిబాట..

**ప్రభుత్వ విద్యపై అవగాహన**
**- పిల్లల శారీరక, మానసిక వికాసానికి పునాది**
**- డబ్బులు అదా చేసుకోండి**
**- మగ్ధుంపూర్ లో బడిబాట నిర్వహించిన ఉపాధ్యాయులు**



నంగునూరు మండలం మే 29 విజన్ ఆంధ్ర : ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించి వారి శారీరక, మానసిక వికాసానికి పునాది వేసుకోవాలని మగ్ధుంపూర్ సర్పంచి పాకాల శ్రీనివాస్ తల్లిదండ్రులకు పిలుపు ఇచ్చారు. నంగునూరు మండలం మగ్ధుంపూర్ లో శుక్రవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బండారు ప్రసాద రెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు బడి బాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాకాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ బడిలో నాణ్యమైన విద్య ఉచితంగా అందుతుందని చెప్పారు. పిల్లల భవిష్యత్తుకు ఉజ్వల పునాది ఏర్పడుతుందని తెలిపారు. జీవన నైపుణ్యాలను నేర్చుకోవడంతో పాటు, పిల్లల్లో మానసిక, శారీరక వికాసం పెరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అర్హులైన, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు విద్యార్థుల స్థాయికి అనుగుణంగా విద్యా బోధన చేస్తారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివించడం వల్ల వేల రూపాయలు అదా అవుతాయన్నారు. యూనిఫాం, పుస్తకాలు, నోటు పుస్తకాలు ఉచితంగా ఇవ్వడమే కాక అల్పాహారం, మధ్యాహ్న భోజనం, వాటి మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బండారు ప్రసాద రెడ్డి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కల్లూరి నర్సింలు, టి.విజయలక్ష్మి, లీల, కృష్ణవేణి పాల్గొన్నారు

# మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే 29,(విజన్ ఆంధ్ర ప్రతినిధి):ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు కుత్బుల్లాపూర్ ప్రాజెక్టులోనీ బాపూజీ నగర్ సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్స్,జిల్లా సంక్షేమ అధికారి శారద ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా సంక్షేమ శాఖ అధికారి శారద మాట్లాడుతూ, గర్భిణి అయిన నుండి ఆ బిడ్డకి 2 సంవత్సరాల తొలి 1000 రోజులు – బంగారు భవిష్యత్తుకు పునాది అన్నారు, గర్భధారణ నుండి 2 సంవత్సరాల వరకు పిల్లలు సమగ్ర సమగ్ర అభివృద్ధికి మన అందరి బాధ్యత అని వారు అన్నారు.ప్రారంభ బాల్య సంరక్షణ,అభివృద్ధి ఈ సి డి, కార్యక్రమాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమాల ద్వారా 1000 రోజుల బాలల సంరక్షణ,పోషకాహారం,



ఆరోగ్య పరిరక్షణ , పిల్లల సమగ్ర అభివృద్ధిపై అవగాహన కల్పిస్తున్నాము, ఈకార్యక్రమాలలో భాగంగా గర్భిణీలు,బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులకు ఆరోగ్యకరమైన ఆహారం, పరిశుభ్రత,మానసిక మరియు శారీరక అభివృద్ధి అంశాలపై శిక్షణ ఇవ్వబడుతుందనీ, అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లల ఎదుగుదల,ఆరోగ్య పరిస్థితులను పర్యవేక్షించడంతో పాటు, తల్లిదండ్రులకు అవసరమైన సూచనలు అందించబడతాయి. అలాగే,ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార ప్రదర్శనలు,తల్లిదండ్రుల సమావేశాలు,పిల్లల ఆటల కార్యక్రమాలు మరియు ఆరోగ్య పరీక్షలు నిర్వహించుచున్నాము. పిల్లల సమగ్ర అభివృద్ధికి అవసరమైన 6 ముఖ్య అంశాలైన పోషణ, ఆరోగ్యం, ప్రారంభ విద్య మరియు నేర్చుకోవడం, స్పందనాత్మక శిశు సంరక్షణ, భద్రత మరియు రక్షణ,తల్లిదండ్రుల శ్రేయస్సు గురించి చెప్పారు. అదేవిధంగా గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం తీసుకోవడం, తల్లిపాల ప్రాధాన్యత, పిల్లల ఎదుగుదల పర్యవేక్షణ, స్పందనాత్మక పేరెంటింగ్, ఆటల ద్వారా నేర్చుకోవడం, బాలామృతం వినియోగం, హోమ్ విజిట్స్ ద్వారా అందించే సేవలపై అవగాహన కల్పిస్తున్నాము. పిల్లల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ప్రతి కుటుంబం ప్రారంభ బాల్య అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో సిడిపిఓలు, ఐసిడిఎస్ సూపర్వైజర్స్,అంగన్వాడి టీచర్స్, పిల్లల తల్లులు, గర్భిణీలు,బాలింతలు, 7 నెలల నుంచి 3 సంవత్సరాల పిల్లల తల్లులు పాల్గొన్నారు. జిల్లాలో వ్యాప్తంగా అంగన్వాడి కేంద్రాలలో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు.

# జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం

### -మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలి
### - పిఏసిఎస్ చైర్మన్ రాజు యాదవ్
### - రైతుల శ్రేయస్సు మా ప్రభుత్వం లక్ష్యం - పీసీసీ సభ్యులు మున్నూరు కిషన్,మండల అధ్యక్షులు దిగంబర్ రావు.



అందోల్ /మెదక్ మే 29(విజన్ ఆంధ్ర ):రేగోడ్ మండలకేంద్రంలోని పిఏసిఎస్ ఆధ్వర్యంలో రేగోడ్,గజవాడ లో మండల ఫాక్స్ చైర్మన్ రాజు యాదవ్ శుక్రవారం జొన్నల కొనుగోలు కేంద్రాన్ని డైరెక్టర్ల తో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగ పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్ మాట్లాడుతూ మండలంలో రెండు చోట్ల ప్రారంభించబడుతున్న జొన్నల కొనుగోలు కేంద్రం రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.పీసీసీ సభ్యులు మున్నూరు కిషన్,మండల పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు మాట్లాడుతూ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా సహకారంతో రైతుల శ్రేయస్సు,వారి సంక్షేమానికి కట్టుబడి రైతు ప్రయోజనాల కోసం మా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.రైతు ఆరుగాలం ఎంతో కష్టపడి పండించిన పంటను దళారులకు అమ్ముకొని,నష్టపోవద్దు అనే ఉద్దేశంతో జొన్నల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు.ప్రతి రైతు వ్యవసాయ అధికారులను సంప్రదించి తమ పంట అమ్మకాలకు సంబంధించిన ధృవపత్రాలను వెంటబెట్టుకొని సంబంధిత అధికారుల వద్ద టోకెన్లు తీసుకోవాలన్నారు.ఒక్క ఎకరానికి 10 క్వింటాళ్ల చొప్పున తీసుకోవడం జరుగుతుందన్నారు క్వింటలకు 3,699/-రూపాయలను ప్రభుత్వం మద్దతు ధర చెల్లిస్తుందన్నారు.రైతులు నేరుగా అధికారులను సంప్రదించి తమ ధాన్యాన్ని అమ్ముకోవాలని తెలిపారు.సెంటర్ల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అన్ని ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సీతారావమ్మ,ఎస్సై పోచయ్య,పిఏసిఎస్ డైరెక్టర్లు రాములు, శివాజీ రావు,బాలకృష్ణ రెడ్డి,సాయిలు,సంగయ్య,టిక్యా నాయక్,ఏయంసి డైరెక్టర్లు ఫాజిల్, సంగమేశ్వర్,మాజీ డైరెక్టర్ సవాద్ భూంరెడ్డి,మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షురాలు ఫాతిమా చోటు మియా, మాజీ ఎంపీటీసీ గొల్ల నర్సింలు, మాజీ సర్పంచ్ సుంకే రమేష్,నర్సింలు,నాయకులు పిర్యా నాయక్,సంగ్య నాయక్,వీరా రెడ్డి,అశోక్ రెడ్డి,వ్యవసాయ విస్తీర్ణ అధికారులు మహేష్,కావ్య,భూలక్ష్మి,వివిధ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్క సుమన్ ను అరెస్టు చేయాలి

కల్లూరు, మే 29(విజన్ ఆంధ్ర) : ఉగ్రవాద కార్యకలాపాలను ప్రోత్సహించేలా వ్యాఖ్యలు చేసిన బారాస పార్టీ నాయకులు బాల్క సుమన్ ను తక్షణమే అరెస్టు చేయాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎస్కే ఉస్మాన్, నాయకులు అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, తక్కెలపాటి దుర్గాప్రసాద్, కాటేపల్లి కిరణ్, మట్ట రామకృష్ణ గౌడ్,భాగం ప్రభాకర్ డిమాండ్ చేశారు. తాజాగా బీఆర్ఎస్ పార్టీ నాయకుడు బాల్క సుమన్ చేసిన వివాదాస్పద వాక్యాలు ప్రజలను రెచ్చగొడుతూ ప్రభుత్వ, ప్రజా ఆస్తులను ధ్వంసం చేయాలని ప్రేరేపించేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయని ఆరోపిస్తూ "భవనాలు కూల్చండి, ఆఫీసులు కూల్చండి, రైల్వే పట్టాలు కోసేయండి" వంటి వ్యాఖ్యలు సమాజంలో అశాంతి, విధ్వంసానికి దారితీసే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఆరోపణలపై కాంగ్రెస్ నాయకులు ఘాటుగా స్పందించి స్థానిక ఠాణ లో ఎస్.ఐ డి.హరితకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ భాగం నీరజచౌదరి,మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, సంతాన వేణుగోపాలస్వామి గుడి చైర్మన్ దారా రంగా,కౌన్సిలర్లు ఉబ్బన రాంబాబు,నాయకులు పాల్గొన్నారు.




# ప్రారంభమైన పాలిటెక్నిక్ ప్రవేశాల సైలింగ్

నంగునూరు, మే 29 విజన్ ఆంధ్ర : పాలీసెట్ – 2026 ప్రవేశాల కౌన్సెలింగ్ శనివారం ప్రారంభమైంది. రాజగోపాల పేటలోని సిద్దిపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ లో పాలిసెట్ అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన ప్రారంభం అయ్యింది. ఎస్సెస్సీ, పాలీసెట్–2026లో ఉత్తీర్ణులై ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కోసం స్లాట్ బుక్ చేసుకున్న విద్యార్థుల ధ్రువ పత్రాలను పరిశీలించి లాగిన్ ఐడీ కేటాయించారు. పాలీసెట్ – 2026ను ఈ నెల 13వ తేదిన నిర్వహించారు. ఈ ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణులు అయిన వారికి ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశం కోసం శనివారం ప్రారంభం అయిన కౌన్సిలింగ్ జూన్ 1 వ తేదీ వరకు జరుగుతుందని రాజగోపాల పేట పాలిటెక్నిక్ ప్రధానాచార్యుడు, పాలిసెట్ కౌన్సిలింగ్ సమన్వయకర్త అలుగోజు గోవర్ధన్ తెలిపారు. స్లాట్ విధానంలో నిర్వహించే ఈ కౌన్సెలింగ్ లో విద్యార్థులకు సంబంధించిన వివిధ రకాల ధ్రువపత్రాల పరిశీలన చేస్తారని తెలిపారు. అనంతరం వెబ్ ఆప్షన్స్ కు సంబంధించిన సూచనలు ఇస్తారని తెలియజేశారు. విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శనివారం నిర్వహించిన ధ్రువపత్రాల పరిశీలనలో 192 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. సిద్ధిపేట జిల్లాలో రాజగోపాలపేట పాలిటెక్నిక్‌తో పాటు, చిన్నకోడూరు మండలంలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్, హుస్నాబాద్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్, చేర్యాల లోని ప్రభుత్వ పాలిటెక్నిక్, గజ్వేల్ లోని ప్రభుత్వ ఆదర్శ పాలిటెక్నిక్ లలో హెల్ప్ లైన్ కేంద్రాలు ఏర్పాటు చేశారని తెలిపారు.ఈ కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రధానాచార్యుడు అలుగోజు గోవర్ధన్ ఆధ్వర్యంలో బి.అభినవ్ పర్యవేక్షణలో జరిగింది. వై.రాజు, వి.రామకృష్ణ, సయ్యద్ షహబాజ్, పాతూరి శ్రీనివాస రెడ్డి, రాజమౌళి, విజయకుమార్, శ్రీనివాస్, జ్యోతి, మధుబాబు, దీపిక, వేణుమాధవ్ తదితరులు విద్యార్థుల ధ్రువపత్రాలు పరిశీలించారు.

# వీఏఓల సమ్మెకు పుట్ట మధూకర్ మద్దతు

### - హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ బుకాయింపు
### - మంథని మాజీ ఎమ్మెల్యే ధ్వజం



మల్హర్, మే 29 విజన్ ఆంధ్ర :ప్రజలకు ఆశలు చూపి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం కొయ్యూరులో తెలంగాణ ఐకేపీ వీఏఓ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె శిబిరాన్ని శుక్రవారం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సందర్శించి సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఉద్యోగుల వేతనాలు పెంచి గౌరవించారని గుర్తు చేశారు. 20 ఏళ్లుగా పనిచేస్తున్న వీఏఓలకు కనీస వేతనం రూ.20 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన రెగ్యులరైజేషన్, ప్రమోషన్లు, ఇన్సూరెన్స్ హామీలను విస్మరించి, ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. రాబోయే రోజుల్లో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని, కేవలం ఓట్ల కోసం వచ్చే నాయకులను కాకుండా స్థానిక నాయకులను ప్రజలు గమనించాలని కోరారు.

# ఉయ్యాల పాటలతో ప్రభుత్వ వైఫల్యాలపై ఉపాధి కూలీల ఆవేదన

### - హామీల అమలు ఎక్కడ?.. బతుకమ్మ ఆడి నిరసన తెలిపిన కూలీలు
### - కొండంరాజుపల్లిలో బతుకమ్మ రూపంలో ప్రభుత్వానికి నిరసన సెగ

నంగునూరు మండలం మే 29 విజన్ ఆంధ్ర : అధికారంలోకి వచ్చి ఉయ్యాలో.. ఇచ్చిన మాటలు మరిచి ఉయ్యాలో...గద్దెనెక్కి ఉయ్యాలో.. హామీలు గాలికి వదిలి ఉయ్యాలో...అంటూ ఉపాధి హామీ కూలీలు ప్రభుత్వానికి తమ నిరసన తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో నిరసన రూపంగా మారిన బతుకమ్మను కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యానికి నిరసన రూపంగా ఉపాధి హామీ కూలీలు మరోసారి మలుచుకున్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కొండంరాజు పల్లిలో ఉపాధి హామీ కూలీలు పని చేస్తున్న ప్రదేశంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం అయిందని బతుకమ్మ ఆట పాట రూపంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. శుక్రవారం కొండంరాజుపల్లిలో పని ప్రదేశంలో ఉపాధి హామీ కూలీలు విరామ సమయంలో బతుకమ్మ ఆడుతూ నిరసనను తెలిపారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ఉయ్యాల పాటలు పాడారు. మొక్క జొన్నలు, వడ్ల కొనుగోలులో అధికారుల



వైఫల్యాన్ని, కొనుగోలు కేంద్రాల్లో పేరుకు పోయిన ధాన్యంతో రైతులు పడుతున్న కష్టాలను, మిల్లర్లు ధాన్యం దిగుమతి చేసుకోక పోవడంతో నష్టాలను బతుకమ్మ పాటగా మార్చి పాడుతూ బతుకమ్మ ఆడారు. రైతు బంధు వేయక పోవడం, ధాన్యానికి బోనస్ ఇవ్వక పోవడం, రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో కాకపోవడం వల్ల తాము పడుతున్న కష్టాలను ఉయ్యాల పాటలో ఏకరువు పెట్టారు. ఎన్నికలు ముందు అదిగిచ్చి బుదిగిచ్చి కాంగ్రెస్ పార్టీ ఓట్లు వేయించుకుందని ఉయ్యాలో పాటలో విమర్శించారు. అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయడం లేదని వాపోయారు. హామీలను నమ్మి ఓటేయడంతో ఎన్నడూ రాని కష్టాలు వచ్చాయని బతుకమ్మ రూపంలో తమ నిరసనను తెలియజేశారు.

## కాలనీలో కరెంట్ కష్టాలు తీర్చిన కౌన్సిలర్ కళ్యాణి

చేవెళ్ల, మే 29 (విజన్ ఆంధ్ర): అంగడి బజార్ కాలనీలోని 18వ వార్డులో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కౌన్సిలర్ కళ్యాణియాదగిరి తెలిపారు. వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి స్థానిక ఎమ్మెల్యేతో మాట్లాడగా వెంటనే స్పందించి 15 కరెంటు స్తంభాలు, లైట్లు మంజూరు చేయించామని ఆమె పేర్కొన్నారు. శుక్రవారం విద్యుత్ శాఖ ఏఈ, ఏఓలను వార్డుకు తీసుకెళ్లి స్తంభాలు ఏర్పాటు చేయాల్సిన ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కళ్యాణియాదగిరి మాట్లాడుతూ... ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే తమ లక్ష్యమని, కాలనీలో ఎక్కడా చీకట్లు లేకుండా చర్యలు తీసుకుంటామని వివరించారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని విద్యుత్ శాఖ అధికారులు హామీ ఇచ్చారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన కౌన్సిలర్ కళ్యాణియాదగిరికి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, స్థానికులు పాల్గొన్నారు.

## లారీల కొరతతో నిలిచిపోయిన ధాన్యం కొనుగోలు

### - చౌటకూర్‌లో చిన్నకారు రైతుల ఆవేదన..

### వర్షాల భయంతో నిద్రలేని రాత్రులు

చౌటకూర్ మే 29 ( విజన్ ఆంధ్ర ):- మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర ఆలస్యం జరుగుతుండటంతో చిన్నకారు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని ఐకేపీ, డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి సుమారు 15 రోజులుగా బస్తాల్లో నింపి ఉంచినప్పటికీ ఇప్పటివరకు పూర్తిస్థాయిలో కొనుగోలు చేపట్టకపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం బస్తాలు పెద్ద ఎత్తున పేరుకుపోయినా, లారీల కొరత కారణంగా తరలింపు ప్రక్రియ నిలిచిపోయిందని అధికారులు చెబుతున్నారని రైతులు తెలిపారు. ప్రతిరోజూ "రేపు లారీ వస్తుంది", "త్వరలోనే ధాన్యం తరలిస్తాం" అంటూ అధికారులు హామీలు ఇస్తున్నప్పటికీ పరిస్థితిలో మార్పు కనిపించడం లేదని రైతులు వాపోతున్నారు.ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో కురిసిన అకాల వర్షాలతో ధాన్యం తడిసిపోగా, మరికొన్ని బస్తాలు కూడా వర్షాలకు గురయ్యే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వాతావరణ శాఖ మరోసారి వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని హెచ్చరిస్తున్న నేపథ్యంలో రైతుల్లో భయం మరింత పెరిగింది. ఎంతో కష్టపడి



## ఫర్నిచర్ హోమ్ డిస్కౌంట్‌కు భారీ స్పందన

### -70 శాతం డిస్కౌంట్ ప్రకటించిన ఫర్నిచర్ యాజమాన్యం

### -ఈ ఆఫర్ మే 29,30,31 మరియు జూన్ 1 వరకు మాత్రమే

### - మొదటి రోజు కస్టమర్ల రద్దీతో కితకిటలాడిన ఎస్ కన్వెన్షన్ హాల్ ప్రాంగణం



అనంతపురం రూరల్ మే 29 (విజన్ ఆంధ్ర ): ఫర్నిచర్ హోమ్ ప్రోడక్ట్ వారి భారీ డిస్కౌంట్ కు కస్టమర్ల రద్దీ తో మొదటి రోజు శుక్రవారం కక్కలపల్లిలోని కియా షో రూమ్ దగ్గర ఉన్న ఎస్ కన్వెన్షన్ హాల్ ప్రాంగణం కితకిటలాడింది. ఈ సందర్భంగా ఫర్నిచర్ నిర్వాహకులు పవన్ నారాయణ్ ఆచార్ మాట్లాడుతూ ఈ భారీ డిస్కౌంట్ కేవలం కస్టమర్లను దృష్టిలో ఉంచుకొని వాటికీ నచ్చిన ఫర్నిచర్ ను అందుబాటులోకి తేవడం జరిగిందని అన్నారు. ఇందులో భాగంగా 30నుంచి 70 శాతం వరకు డిస్కౌంట్ లభిస్తుందని ప్రతి ఒక్కరు ఈ డిస్కౌంట్ ను సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశంతో 29,30,31 మరియు జూన్ 1 వరకు నిర్వహించేందుకు శ్రీకారం చుట్టామని ఆచార్ తెలిపారు. ప్రారంభించిన మొదటి రోజె కస్టమర్లు వారికీ నచ్చిన వాటిని కొనుగోలు చేయడం జరిగిందని, ధర ఎక్కువ ఉన్నప్పటికీ డిస్కౌంట్ ఆఫర్ తో అతి తక్కువ ధరకు కొనుగోలు చేయడం చాలా సంతోషంగా ఉందని కస్టమర్లు సంతోషం వ్యక్తం చేసారు.

## రాహుల్ గాంధీ సమావేశంలో పాల్గొన్న మందుల సూర్య కిరణ్

విజన్ ఆంధ్ర (29) న్యూ ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయం ఇందిరా భవన్‌లో ఎస్సీ విభాగం జాతీయ కోఆర్డినేటర్లు ,వివిధ రాష్ట్రాల చైర్మన్లు మరియు డీసీసీ చైర్మన్లతో ముఖ్య సమావేశం నిర్వహించారు, ఈసమావేశానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హాజరై వివిధ అంశాలపై మాట్లాడారు, ఈసమావేశంలో సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ, పార్టీ సంస్థాగత బలోపేతం, అణగారిన వర్గాల స్వరాన్ని మరింత బలంగా వినిపించే అంశాలపై సార్థకమైన చర్చ జరిగింది, ఈ కార్యక్రమంలో తెలంగాణకు చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, మందుల సూర్య కిరణ్ పాల్గొని, తన అభి ప్రాయాలను వ్యక్తం చేశాడు, పార్టీ బలోపేతం కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై నాయకులతో చర్చించారు, ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మందుల సూర్య కిరణ్‌కు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయిలకు చేరుకోవాలని ఆకాంక్షించారు



## నిజాం షుగర్ ఫ్యాక్టరీ కై పోరాడిన నాయకుల కేసు కొట్టివేత...

బోధన్, మే 29(విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో నాటి పాలకులు ఇచ్చిన హామీ ప్రకారం బోధన్ లోని నిజాం షుగర్ ఫ్యాక్టరీని ప్రారంభించాలని నిజాం సుగర్ రక్షణ కమిటీ, తెలంగాణ సామాజిక పార్టీ ఆధ్వర్యంలో 2018లో రిలే నిరాహార దీక్షలు అమర నిరాహార దీక్షలు చేపట్టిన బీర్కూర్ శంకర్, మల్లేష్, వరదయ్య, రాఘవులు, గుమ్ముల గంగాధర్, జంభిశెట్టి శంకర్, యేశాల గంగాధర్, సుల్తాన్ సాయిలు, రాములు యాదవ్, గోపి, షేక్ బాబు, షేక్ ఫారుక్ తదితర నాయకులపై కేసులను పెట్టారు. అట్టి కేసు విషయములో కోర్టు చుట్టూరా 8 సంవత్సరాలుగా తిరుగుతున్న నాయకులపై పెట్టిన కేసులో సాక్షాదారాలను ప్రవేశపెట్టనందున విచారించిన న్యాయమూర్తి ఫ్యాక్టరీకై పోరాడిన నాయకులు నిర్దోషులని శుక్రవారం తీర్పు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర సాధనకై జరిగిన మలిదశ ఉద్యమంలో రాష్ట్రం ఏర్పడితే బోధన్ ప్రాంతంలో నిజాం షుగర్ ఫ్యాక్టరీని స్వాధీనం చేసుకుని, ప్రభుత్వ ఆధ్వర్యంలోనే నడిపిస్తామని వాగ్దానం చేసి, రాష్ట్రం



ఏర్పడ్డాక అధికారంలోకి వచ్చిన నాటి టిఆర్ఎస్ పార్టీ నడిచే ఫ్యాక్టరీని బంద్ చేసి ఈ ప్రాంత ప్రజలను మోసం చేసింది. అయితే 2018లో అసెంబ్లీకి జరిగే ఎన్నికలు నిజాం షుగర్ రక్షణ కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు తెలంగాణ దీక్షస్థల్ లో సుమారు 200 రోజులు జరిగాయి.

## రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు వేగవంతం

### - గోదాముల పరిశీలనలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి

### - అకాల వర్షాల నేపథ్యంలో ప్రత్యామ్నాయ నిల్వలపై దృష్టి

### చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం

దౌల్తాబాద్, మే 29(విజన్ ఆంధ్ర): రైతులు ధాన్యం విక్రయంలో ఎలాంటి ఇబ్బందులు పడకుండా కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం అన్ని విధాల కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ కె. హైమావతి పేర్కొన్నారు. అకాల వర్షాల కారణంగా రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో శుక్రవారం దౌల్తాబాద్ మండలంలోని రైతు వేదిక వెనుక గల సీడబ్ల్యూసీ గోదాంలను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగుతోందని, కొనుగోళ్లు మరింత వేగవంతం చేయడానికి జిల్లా యంత్రాంగం శాయశక్తులా పనిచేస్తోందని తెలిపారు. మిల్లుల వద్ద స్థలాభావం కారణంగా ధాన్యం దిగుమతిలో ఆలస్యం జరుగుతోందని, దీనికి ప్రత్యామ్నాయంగా స్థానికంగా అందుబాటులో ఉన్న గోదాంలను వినియోగంలోకి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నామని చెప్పారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలోని సీడబ్ల్యూసీ గోదాంలో ప్రస్తుతం నిల్వ ఉన్న శనగ ధాన్యాన్ని పక్కనే ఉన్న మక్కల గోదాంలోకి తరలించి, మొత్తం గోదాంను వరి నిల్వలకు అనుకూలంగా మార్చాలని డీఎం మార్కెటింగ్ నాగరాజును ఫోన్ ద్వారా ఆదేశించారు. ఈ గోదాంను పూర్తి స్థాయిలో రైతుల ధాన్యం నిల్వలకు ఉపయోగించేలా స్థానిక మార్కెట్ కమిటీ చైర్మన్, అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని, రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని రైతులకు సూచించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడానికి జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందన్నారు. దౌల్తాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బలాపురం కనకయ్య యాదవ్, వైస్ చైర్మన్ మద్దెల స్వామి, దౌల్తాబాద్ తహశీల్దార్ చంద్రశేఖర రావు,ఏపీఎం మహిపాల్,ఆర్ నాగరాజు తదితరులున్నారు.

# రాజకీయంగా మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలి...



తిరుపతి, మే 29 : మాజీ ఎమ్మెల్సీ, పంచాయతీరాజ్ ఛాంబర్ జాతీయ అధ్యక్షులు వై వి బి రాజేంద్రప్రసాద్ రాజకీయంగా మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య ఆకాంక్షించారు. శుక్రవారం ఉయ్యూరులో ఉన్న వైవిబి రాజేంద్రప్రసాద్ ను సింగంశెట్టి సుబ్బరామయ్య తో పాటు పలువురు రాష్ట్ర జిల్లా పంచాయతీరాజ్ ఛాంబర్ నాయకులు కలసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వీటి వల్ల ప్రకటించిన టిడిపి జాతీయ కమిటీల్లో రాజేంద్రప్రసాద్ కు ఉపాధ్యక్షులుగా నియమించినందుకు వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో రాజకీయంగా మరింతో ఎదగాలని ఆకాంక్షించారు. సందర్భంగా సింగంశెట్టి సుబ్బరామయ్య మాట్లాడుతూ వై వి బి రాజేంద్రప్రసాద్ నాయకత్వంలో రాష్ట్రంలోని స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు ప్రత్యేక గౌరవం లభించిందన్నారు. అంతేకాకుండా గ్రామాల అభివృద్ధికి నిధులు ఇప్పించటంలో వైవిపి రాజేంద్రప్రసాద్ ఎంతో కీలకంగా వ్యవహరించారని అలాంటి మహోన్నత వ్యక్తి భవిష్యత్తులో ఆయురారోగ్య సుఖసంతోషాలతో ఉండాలని మనసారా వెంకటేశ్వర స్వామిని కోరుకున్నట్లు తెలిపారు. రాజేంద్రప్రసాద్ కు సింగంశెట్టి సుబ్బరామయ్య వెంకటేశ్వర స్వామి ప్రసాదాలను అందజేయడంతో పాటు శ్రీవారి చిత్రపటాన్ని బహూకరించారు. రాజేంద్ర ప్రసాద్ ను శాలువతో సత్కరించి భారీ కేకును కట్ చేసి అక్కడున్న వారికి పంచిపెట్టారు. ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ప్రతాప్ రెడ్డి, గోగినేని వసుధ, ముని రెడ్డి, ధనుంజయ యాదవ్, మాజీ సర్పంచులు మాజీ జడ్పిటిసిలు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# పేకాట స్థావరాలపై పోలీసుల దాడులు



## ఆర్పీ గార్డెన్ పేకాట కేంద్రంగా మారింద

బెల్లంపల్లి మే 29 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మండలం కన్నాల శివారులోని ఆర్పీ గార్డెన్‌లో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై తాళ్లగురిజాల పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. భారీ మొత్తంలో నగదు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని పలువురిని అదుపులోకి తీసుకున్నారు.

పోలీసుల కథనం ప్రకారం.. తిరుమల హిల్స్ సమీపంలోని ఆర్పీ గార్డెన్‌లో గుట్టుచప్పుడు కాకుండా పేకాట నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో ఎస్సై రామకృష్ణ తన సిబ్బందితో కలిసి దాడులు చేపట్టారు.

ఈ సందర్భంగా అక్కడ పేకాట ఆడుతున్న

జె. క్రాంతి కుమార్, డి. శ్రీనివాస్, ఎ. పోశం, తొంగల వెంకటేష్, గొడిశాల మణిరాజ్, గాజు గంగాధర్, సింగతి రవి, సలేందర్ కేశవ్, ఎండీ హఫీజ్ లను పట్టుకున్నారు.

వారి వద్ద నుంచి రూ. 1,28,240 నగదు, 104 పేకముక్కలు, 8 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.

పట్టుబడిన వారిలో ఆర్పీ గార్డెన్ యజమాని ఎండీ హఫీజ్ కూడా ఉండటంతో ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. గార్డెన్‌ను కేంద్రంగా చేసుకుని పేకాట నిర్వహిస్తున్నారనే ఆరోపణలు గతంలోనూ వినిపించాయని స్థానికులు పేర్కొంటున్నారు.

ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై నిరంతరం నిఘా కొనసాగుతుందని, పేకాట నిర్వహించినా, పాల్గొన్నా కఠిన చర్యలు తప్పవని తాళ్ళగురిజాల ఎసై రామకృష్ణ హెచ్చరించారు.

# నకిలీ విత్తనాల అమ్మకాలపై కఠిన చర్యలు

ఏన్కూరు, మే 29(విజన్ ఆంధ్ర): నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎ.నరసింహారావు హెచ్చరించారు. శుక్రవారం మండల పరిధిలోని టిఎల్ పేట గ్రామంలో సర్పంచ్ ప్రవీణ్, కార్యదర్శి గోపి ఆధ్వర్యంలో గ్లైసిల్, నకిలీ బీటీ పత్తి విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు అనధికారికంగా విక్రయించే గ్లైసిల్ బీటీ పత్తి విత్తనాలను వినియోగించవద్దని సూచించారు. ఇటువంటి విత్తనాల వాడకం వల్ల పంట దిగుబడులతో పాటు రైతుల ఆరోగ్యానికి కూడా ముప్పు ఏర్పడే అవకాశముందని వివరించారు. గ్రామాల్లో నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టడంలో సర్పంచులు, పంచాయతీ అధికారులు, గ్రామ నిఘా సమితి సభ్యులు మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు కీలక బాధ్యత వహించాలని పేర్కొన్నారు. గ్రామాల్లోకి వచ్చి నకిలీ విత్తనాలకు అడ్వాన్స్ బుకింగ్ లు చేసే లేదా అక్రమంగా అమ్మకాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటువంటి సమాచారం తెలిసిన వెంటనే వ్యవసాయ శాఖ లేదా పోలీసు అధికారులకు తెలియజేయాలని రైతులను కోరారు. పంట కోతల అనంతరం పంట అవశేషాలను భూమిలో కలియదున్నాలని సూచించారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల భూమి సారవంతత తగ్గడంతో పాటు




పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. పంట అవశేషాల దహనం చేసిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం జరిమానాలు మరియు జైలు శిక్షలు విధించే అవకాశం ఉందన్నారు. అలాగే రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ త్వరగా పూర్తి చేసుకోవాలని, మొబైల్ నంబర్ అప్డేషన్‌ను సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కె.కమలాకర్, గ్రామ నిఘా సమితి సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## మహిళా వారోత్సవాలతో మహిళా సంఘాలకు ఆర్థిక భరోసా: ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల, మే 29 (విజన్ ఆంధ్ర): మహిళల ఆర్థిక స్వావలంబనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ కార్యాలయంలో “మహిళా వారోత్సవాలు” కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సమతవెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా సమాఖ్యలకు చెందిన సంఘాల సభ్యులకు రూ. 2 కోట్ల రుణాల చెక్కును ప్రజాప్రతినిధులు, అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మహిళల జీవనోపాధి మెరుగుదలకు, సంఘాల బలోపేతానికి ఈ రుణాలు దోహదపడతాయని తెలిపారు. మహిళలు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయాన్ని సద్వినియోగం చేసుకుని వివిధ రంగాల్లో అభివృద్ధి సాధించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యాదగిరి, వైస్ చైర్‌పర్సన్ రాములు గౌడ్, కౌన్సిలర్లు మంగలి కళ్యాణియాదగిరి, దూత మల్లేష్, అదనపు జిల్లా మిషన్ సమన్వయకర్త శ్రీలత, పట్టణ మిషన్ సమన్వయకర్త బాలరాజు, ఆర్‌పీలు, మెప్మా సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## బేకరీపై మద్యం మత్తులో వీరంగం.. యువకుడు అరెస్ట్



నంగునూరు, మే 29 : (విజన్ ఆంధ్ర) నంగునూరు మండల కేంద్రంలోని శ్రీ గణేష్ బెంగళూరు అయ్యంగార్ బేకరీ వద్ద మద్యం మత్తులో తుంటరి చర్యలకు పాల్పడిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు.

పోలీసుల వివరాల ప్రకారం.. మే 28 రాత్రి 9:30 గంటల సమయంలో బేకరీ నిర్వహిస్తున్న దయానంద్‌పై అదే గ్రామానికి చెందిన పల్లపు శేఖర్ (తండ్రి వెంకటయ్య) మద్యం సేవించి వచ్చి దాడికి పాల్పడ్డాడు. బేకరీ వద్ద హంగామా సృష్టించి తుంటరి చర్యలు చేశాడని తెలిపారు.

ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, శేఖర్‌ను శుక్రవారం అరెస్ట్ చేసి సిద్దిపేట కోర్టుకు రిమాండ్‌కు తరలించినట్లు రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ ఎస్ఐ తెలిపారు.ప్రజా శాంతిభద్రతలకు భంగం కలిగించేలా ఎవరైనా తుంటరి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

# వివోఏల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**- అల్లి దేవేందర్**

**- వివోఏల సమ్మెలో భాగంగా వంటావార్పు**

చేవెళ్ల, మే 29 (విజన్ ఆంధ్ర): వివోఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వివోఏల రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు చేవెళ్ల పట్టణ కేంద్రంలో కొనసాగుతున్న సమ్మె 13వ రోజుకు చేరుకున్న సందర్భంగా శుక్రవారం వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లి దేవేందర్, ఐకెపి వివోఏ మండల సలహాదారు చంద్రశేఖర్ మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఇప్పటికీ అమలు చేయలేదని విమర్శించారు. వివోఏలకు కనీస వేతనం రూ. 26 వేలు నిర్ణయించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, అర్హులైన వివోఏలకు సీసీలుగా పదోన్నతి కల్పించాలని, హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయడంతో పాటు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐకెపి వివోఏ ల సంఘం చేవెళ్ల మండల అధ్యక్షురాలు కవిత, ప్రధాన కార్యదర్శి ఆలూరు ప్రమీల, కోశాధికారి జ్యోతి, వివోఏ లు శంకర్, రమేష్, సుజాత, ప్రేమలత, అమృత, నిర్మల, సల్మా, అస్రా బేగం, లలిత, స్వప్న, హేమలత, కవిత, సుశీల తదితరులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక సెలవు పై వెళ్తున్న కమిషనర్ ను అభినందించిన ఆర్డీఓ



బద్వేలు, మే 29 (విజన్ ఆంధ్ర) బద్వేలు మున్సిపల్ కమిషనర్ వాకమల్ల నరసింహారెడ్డి దీర్ఘకాలిక సెలవు పై వెళుతున్న సందర్భంగా నేడు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో బద్వేల్ రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి కమిషనర్ గా పదవి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి బద్వేల్ పట్టణం లో అనేక అభివృద్ధి పనులు చేయుటలో తన ప్రతిభ కనపరిచి మున్సిపల్ అభివృద్ధికి పాటుపడి ప్రజల మన్ననలు పొందారని ఆయన అన్నారు అనంతరం మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ బద్వేల్ మున్సిపాలిటీలో అనేక అభివృద్ధి పనులు చేపట్టుటకు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎక్కువ మొత్తంలో నిధులు తీసుకువచ్చి బద్వేల్ పట్టణ అభివృద్ధికి ఎంతగానో అభివృద్ధి చేశామని అదేవిధంగా నాకు సహకరించిన వివిధ పార్టీల రాజకీయ నాయకులు, కార్యాలయ సిబ్బంది, ముఖ్యంగా బద్వేల్ రెవిన్యూ డివిజన్ అధికారి చంద్రమోహన్ కు నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత డా,, గానుగపెంట హనుమంతరావు, సీనియర్ అడ్వకేట్ ప్రసాద్, నోబుల్ స్కూల్ కరస్పాండెంట్ శంకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పార్థసారథి, ఆర్యవైశ్య నాయకుడు సుబ్బారావు, వివిధ పార్టీల నాయకులు మున్సిపల్ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిద్దాం: – జిల్లా కలెక్టర్ రాజర్షిషా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 29, (విజన్ ఆంధ్ర) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా అత్యంత వైభవంగా, అధికారికంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు ఆఫీస్ లో జూన్ 2 న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల ముందస్తు ఏర్పాట్లపై అన్ని శాఖల జిల్లా అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన ఈ శుభదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంతో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రధాన వేడుక జరిగే కలెక్టరేట్ ప్రాంగణంలో ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు, ప్రజాప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన నీడ సదుపాయం, తాగునీరు, వైద్య సహాయం అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. జూన్ 1, 2 తేదీలలో జిల్లాలోని అన్ని ముఖ్య ప్రభుత్వ కార్యాలయాలు, చారిత్రక కట్టడాలను విద్యుత్ దీపాలంకరణతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు. వేడుకల్లో భాగంగా జాతీయ జెండా ఆవిష్కరణ, అమరవీరుల స్మారక స్తూపాల వద్ద నివాళులు అర్పించే కార్యక్రమాల్లో ప్రోటోకాల్‌ను కచ్చితంగా పాటించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ వేడుకలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా, సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు ఆర్ఎస్ చిత్రు, ఎస్.రాజేశ్వర్, ఏవో వర్ణ, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులకు ఏర్పాట్లు కల్పించని పాపన్నపేట తహసీల్దార్

పాపన్నపేట 29 మే, విజన్ ఆంధ్ర; ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమంలో సరిపోని గదిలో తహసీల్దార్ ఏర్పాటు చేయడంపై ప్రజా ప్రతినిధులు,లబ్దిదారులు అసహనం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ గదిలో మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు చేతుల మీదుగా చెక్కులు అందుకోవాలని వచ్చిన లబద్ధిదారులు ఒకరిపై ఒకరు పడే విదంగా ఉండడంతో ప్రజా ప్రతినిధులు ఆరు బయటే నిలుచొవలసి వచ్చింది. సరిపోని గదిలో వంద మందికిపైగా లబ్ధిదారులతో నిర్వహించిన చెక్కుల పంపిణి కార్యక్రమం అస్తవ్యస్థంగా మారింది. "అరవైలో వంద" అన్నట్లుగా చిన్న సమావేశ మందిరంలో భారీ సంఖ్యలో లబ్ధిదారులను కూర్చోబెట్టడంతో ప్రజా ప్రతినిధులు లబ్దిదారులు, కార్యకర్తలు,తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు.

ఎమ్మెల్యే పాల్గొన్న ఈ కార్యక్రమంలో విద్యుత్ సరఫరా పదేపదే నిలిచిపోవడంతో చీకట్లోనే కార్యక్రమం కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. కరెంట్ దోబూచులాటతో లబ్ధిదారులు,అధికారులు, ప్రజాప్రతినిధులు ఇబ్బందులు పడ్డారు. సరిపడా ఏర్పాట్లు లేకపోవడంతో కొందరు ప్రజాప్రతినిధులు,మహిళలు సమావేశ మందిరం బయటే నిలబడాల్సి వచ్చింది.

లబ్ధిదారులకు చెక్కులు అందజేసే కార్యక్రమం కోసం ముందస్తు ప్రణాళిక లేకుండా అధిక సంఖ్యలో ప్రజలను పిలవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కనీసం తాగునీరు,ఫ్యాన్లు,విద్యుత్ బ్యాకప్ వంటి సౌకర్యాలు కూడా లేకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేశారు.

# అవినీతిని సహించేది లేదు....

## భారత రాష్ట్ర సమితి

మధిర,మే29( విజన్ ఆంధ్ర)మధిర మున్సిపాలిటీ లో జరుగుతున్న అవినీతి,అక్రమ టెండర్ లకు దీ=ూ పార్టీ అడుగడుగున వెతిరేకిస్తాం. చెరువు మట్టి పై 50లక్షలు ప్రజా ధనం అక్రమార్కులు దోచుకుంటున్నారు అని అన్నారు. అభివృద్ధి పనులకు మేము అడ్డు కాదని దీ=ూ నాయకులు కృష్ణ ప్రసాద్ ,ఎజ అప్పారావు ,కనుమూరి వెంకటేశ్వరావు,అరిగే శ్రీనుఅన్నారు.ప్రతి అభివృద్ధి పనులు కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ కాంట్రాక్టర్లు , కాంగ్రెస్ పార్టీకి సహకరించే అధికారులు దోచుకుంటున్నారని ఈ విషయం మల్లు భట్టి విక్రమార్క కు తెలుసా లేదా ఎద్దేవా చేశారు. మున్సిపాలిటీ జరుగుతున్న అభివృద్ధి పనులకు భారత రాష్ట్ర సమితి సహకరిస్తుందని కానీ అభివృద్ధి పేరుతో ప్రజల సొమ్ము అక్రమంగా దోచుకుంటే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దీ=ూ నాయకులు పాల్గొన్నారు

# రూ. 30 లక్షల సోయా ఉత్పత్తుల కేంద్రం ను స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు తో కలిసి ప్రారంభించిన---- జిల్లా కలెక్టర్ రాజర్షిషా

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 29,( విజన్ ఆంధ్ర) మహిళా సాధికారత, గ్రామీణాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక "మహిళా వారోత్సవాలు – 2026" సంబరాల్లో భాగంగా శుక్రవారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలో ఐకేపీ కార్యాలయ ప్రాంగణంలో మహిళా సంఘాలు, గుడిహత్నూర్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ సంయుక్త ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "సోయా ఉత్పత్తుల తయారీ కేంద్రం" ప్రారంభోత్సవ కార్యక్రమంలో శాసనసభ్యులు వెడ్మ బొజ్జు తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో సోయాబీన్ పంట సాగు విస్తృతంగా ఉన్నప్పటికీ, స్థానిక ప్రాసెసింగ్ యూనిట్లు తక్కువగా ఉండటం వల్ల రైతులు, మహిళలు ఆశించిన స్థాయిలో లబ్ధి పొందలేకపోతున్నారని గుర్తించి ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతర్జాతీయ సంస్థ 'ఇక్రిశాట్' సాంకేతిక భాగస్వామ్యంతో, రూ. 30 లక్షల వ్యయంతో ఈ సోయా ప్రాసెసింగ్ యూనిట్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు వెల్లడించారు. గతంలో ఇంద్రవెల్లి మండలంలో ఏర్పాటు చేసిన మిల్లెట్ (చిరుధాన్యాల) యూనిట్ తరహాలోనే, ప్రస్తుతం గుడిహత్నూర్, ఇంద్రవెల్లి, ఉట్నూర్, నార్నూర్, సిరికొండ మండలాల్లో గ్రామీణ మహిళల ఉపాధి కోసం పెరటి కోళ్ల పెంపకం (బ్యాక్‌యార్డ్ పౌల్ట్రీ), మదర్ యూనిట్లు, ఉట్నూర్‌లో ప్రత్యేక క్యాంటీన్ వంటి వినూత్న అభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నాయని వివరించారు. అదేవిధంగా ప్రారంభ బాల్య అభివృద్ధి పై అవగాహన కల్పిస్తూ, గర్భధారణ సమయం నుండి శిశువుకు రెండు సంవత్సరాలు నిండే వరకు ఉండే 1000 రోజులు జీవితానికి బలమైన పునాది వంటివని తెలిపారు. ఈ కాలంలో పిల్లల ఎదుగుదల కోసం పోషకాహారం, ఆరోగ్యం, ప్రారంభ విద్య, స్పందనాత్మక సంరక్షణ, భద్రత, తల్లిదండ్రుల శ్రేయస్సు అనే 6 సూత్రాలను పాటించాలన్నారు. గర్భిణులు సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని, బిడ్డ పుట్టిన 6 నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఆ తర్వాత అనుబంధ ఆహారంతో పాటు సకాలంలో టీకాలు వేయించాలని సూచించారు. అంగన్‌వాడీ సిబ్బంది గ్రామస్థాయిలో దీనిపై విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు.

అనంతరం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళలకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. మహిళా సంఘాలను కేవలం రుణాలకే పరిమితం చేయకుండా పారిశ్రామికవేత్తలుగా మార్చడమే ప్రభుత్వ సంకల్పమన్న ఆయన, రానున్న రోజుల్లో ప్రభుత్వ గోదాములు, రైస్ మిల్లుల నిర్వహణ బాధ్యతలను కూడా మహిళలకే అప్పగించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ప్రకటించారు. మహిళా సమాఖ్యల రవాణా, వ్యాపార అవసరాల కోసం ప్రతి మండల కేంద్రానికి ఒక ప్రత్యేక బస్సును కేటాయించబోతున్నామని, అలాగే పెట్రోల్ బంకుల ఏర్పాటుకు సైతం అనుమతులు ఇస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న గ్రామ సంఘ భవనాల స్థల సమస్యలను త్వరలోనే సమీక్షించి, ఈ ఏడాది డిసెంబర్ 9 కల్లా అన్ని భవనాల నిర్మాణాలను వంద శాతం పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని, రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నూతన పెన్షన్ల పంపిణీని ఘనంగా ప్రారంభించబోతున్నామని తెలిపారు.

అనంతరం మండల సమైక్య మహిళా సంఘాల సభ్యులకు 29 లక్షల రూపాయల చెక్కులను కలెక్టర్, ఎమ్మెల్యే లు అందజేశారు.

అనంతరం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్థానిక ఉత్పత్తుల స్టాళ్లను, అలాగే ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "ప్రారంభ బాల్య అభివృద్ధి – పోషక సమగ్ర సంరక్షణలో 6 స్తంభాల" అవగాహన సెల్ఫ్ పాయింట్ వద్ద కలెక్టర్, ఎమ్మెల్యే ఫోటోలు దిగా, మహిళలు తయారు చేసిన వివిధ రకాల పోషకాహారలను రుచి చూసి, వారి నైపుణ్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

ఈ సంయుక్త ప్రారంభోత్సవ కార్యక్రమంలో డీఆర్డీవో రవీందర్ రాథోడ్. డిడబ్ల్యూఓ మీల్కా, జడ్పీ సీఈవో రవి. ఏఎంసీ చైర్మన్ ముకాడే ఉత్తమ్, సర్పంచ్ రాథోడ్ మోహన్ సింగ్, ఎంపీడీవో జీవన్ రెడ్డి, ఐకేపీ ఏపీఎం మంజుల, మహిళా సంఘాల ప్రతినిధులు, స్థానిక రైతులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలతో మంచి సత్సంబంధాలను ఏర్పరచుకోవడానికే సమ్మర్ క్యాంపుల నిర్వహణ



**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలి.**

**ముగిసిన సమ్మర్ క్యాంపు, 350 మంది పిల్లలకు సర్టిఫికెట్ల అందజేత.**

**కరాటే యోగ ప్రదర్శన, పోలీసు జాగిలాలచే ప్రత్యేక ప్రదర్శన.**

**కబడ్డీ, వాలీబాల్, కరాటే, టేబుల్ టెన్నిస్, ఆర్చరీ, యోగా, క్రికెట్, పిఈటి లలో నెల రోజులపాటు శిక్షణ.**

**జిల్లా వ్యాప్తంగా ఐదు చోట్ల 600 మంది విద్యార్థులతో వేసవి శిబిరం నిర్వహణ**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 29, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లాలోని చిన్నారులు, పిల్లలకు ఆటవిడుపుగా వేసవి కాలం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో జిల్లాలో 5 చోట్ల నెలరోజులపాటుగా పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు (దాదాపు 400), నార్నూర్(60), ఇంద్రవెల్లి(50), ఇచ్చోడ(40), బోథ్(50) లలో వేసవి శిబిరాలను నిర్వహించి శుక్ర వారం ముగింపు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 5 చోట్ల జిల్లా వ్యాప్తంగా దాదాపు 600 మంది విద్యార్థులు సమ్మర్ క్యాంపుల నందు పాల్గొనడం జరిగింది. శుక్ర వారం పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ముగింపు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు తమ అమూల్యమైన సందేశాన్ని అందజేశారు. మొదటగా జిల్లా ఎస్పీకి చిన్నారుల కరతాళ ధ్వనుల నడుమ ఘన స్వాగతాన్ని పలికారు. తదుపరి చిన్నారులచే యోగ, కరాటే నందు చిన్నారులు నెలరోజుల పాటు తీసుకున్న శిక్షణను ప్రదర్శించారు. తదుపరి జిల్లా పోలీసు జాగిలాల బృందం, పోలీసు జాగిలాలు చేసే వివిధ రకాలైనటువంటి విధులను చిన్నారులకు సవివరంగా వివరించి, ప్రదర్శన చేశారు. తదుపరి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు చిన్ననాటి నుండి ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని తెలిపారు. పిల్లలు ముఖ్యంగా క్రమశిక్షణ ను తప్పనిసరిగా అలవర్చుకోవాలని సూచించారు. పిల్లలకు వ్యాయామం శరీరక అలవాట్లను తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఆరోగ్యమే మహాభాగ్యంగా శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకున్నప్పుడు దానికి మించిన ఆస్తులు లేకుండా ఉంటాయని తెలిపారు. ప్రతిరోజు ఏదైనా ఒక మంచి అలవాటును అలవర్చుకోవాలని తెలిపారు. ఏదైనా ఒక హాబీ ఏర్పాటు చేసుకొని దానిని కచ్చితంగా పాటించే దిశగా కృషి చేయాలన్నారు. ముఖ్యంగా ఏర్పాటు చేసుకోవాల్సిన హాబీలలో పుస్తకాలు చదవడం, డాన్సింగ్, శారీరకంగా కష్టపడే ఆటలు, వంటలు, గార్డెనింగ్ ఇలాంటివి నేర్చుకోవాలని తెలిపారు. వీటివల్ల ఓర్పు వినయం మంచి అలవాట్లు వస్తాయని తెలిపారు. ఈ సమ్మర్ క్యాంప్ విజయవంతానికి కృషి చేసిన రిజర్వ్ సిబ్బంది మరియు యోగా టీచర్, కరాటే టీచర్, గేమ్స్ టీచర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి లు పి మౌనిక, బి సురేందర్ రావు, ఉట్నూరు ఎఎస్పీ రుత్విక్ సాయి కొట్టే, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, డీఎస్పీలు ఎల్ జీవన్ రెడ్డి, కమతం ఇంద్రవర్ధన్, పట్టణ సిఐ లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, ఎన్ చంద్రశేఖర్, రిజర్వ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అధికారులు సమన్వయంతో సర్ - 2026 ను పక్కాగా నిర్వహించాలి: - జిల్లా కలెక్టర్ రాజర్షిషా

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 29, (విజన్ ఆంధ్ర) సర్ -2026 ప్రక్రియను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్లు, ఎన్నికల అధికారులకు ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ, సర్ -2026 ప్రక్రియ నిర్వహణ పై సంబంధిత అధికారులకు పూర్తి అవగాహగంతో కూడిన శిక్షణ ఇవ్వాలన్నారు. రాబోయే 'సర్-2026' కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ఎలాంటి లోపాలు లేకుండా, అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఇందుకు అందించాల్సిన శిక్షణ, సాంకేతిక అంశాలపై ఆయన పలు ముఖ్యమైన మార్గదర్శకాలను జారీ చేశారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ విసి హాల్ నుండి జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులతో కలిసి హాజరయ్యారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులతో సమీక్షిస్తూ, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో 'సర్-2026' విధులను అధికారులు అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఓటరు జాబితాల పర్యవేక్షణ, సవరణలు, ఇతర సాంకేతిక ప్రక్రియలపై సిబ్బందికి పూర్తి అవగాహన కలిగిఉండాలన్నారు. నిర్దేశిత గడువులోగా ఈ ప్రక్రియను పూర్తి చేయడానికి అన్ని విభాగాల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్, సమీక్షలో అడిషనల్ కలెక్టర్ ఆర్.ఎస్.చిత్రు, ఆర్డీవో జగదీశ్వర్ రావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు నలంద ప్రియా, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జొన్నల కొనుగోలు, రవాణాపై- జిల్లా కలెక్టర్ రాజర్షిషా సమీక్ష

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 29, (విజన్ ఆంధ్ర) జొన్నల అన్ లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను, కాంట్రాక్టర్లు ఆదేశించారు.

శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లాలో జొన్నల కొనుగోలు, రవాణా, గోదాముల నిర్వహణ, హమాలీల కేటాయింపులపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జొన్నల కొనుగోలుతో పాటు రవాణా, అన్ లోడింగ్ ప్రక్రియ యుద్ధప్రతిపాదికన పూర్తి చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రవాణా సజావుగా సాగేలా అవసరమైన లారీలను సమకూర్చాలని, గోదాముల్లో తగిన ఏర్పాట్లు ఉండేలా చూసుకోవాలని, హమాలీల కేటాయింపుల్లో ఎలాంటి ఆలస్యం జరగకూడదని, అవసరమైన మేర హమాలీల సంఖ్య పెంచాలని స్పష్టం చేశారు. నిర్దేశిత లక్ష్యాల ప్రకారం పనులు వేగవంతం చేయాలని అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. రైతులను ఇబ్బందులకు గురిచేసిన. విధుల్లో నిర్లక్ష్యం వహించిన కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని కాంట్రాక్టర్లను, అధికారులను హెచ్చరించారు.

ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు ఆర్.ఎస్.చిత్రా, రాజేశ్వర్, మార్క్‌ఫెడ్ డీఎం మహేష్ కుమార్, మార్కెటింగ్ అధికారి గజానంద్, రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా కార్మిక శాఖ అధికారి ముత్యం, సిడబ్ల్యూసి మేనేజర్ రవి, అలాగే ట్రాన్స్‌పోర్ట్, హమాలీ కాంట్రాక్టర్లు, లారీ అసోసియేషన్ ప్రతినిధులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## అంబులెన్స్‌లోనే సురక్షిత ప్రసవం

**తల్లి, శిశువు క్షేమంగా ఉండటంతో కుటుంబ సభ్యుల ఆనందం**

చౌటకూర్ మే 29 (విజన్ ఆంధ్ర) :- చౌటకూర్ మండలం పరిధిలోని ఉప్పరిగూడెం గ్రామానికి చెందిన మమత (24), భర్త శ్రీకాంత్‌కు శు క్రవారం ప్రసవ వేదనలు రావడంతో వెంటనే 108 అంబులెన్స్ సిబ్బంది స్పందించారు. సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి ఎంసీహెచ్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే అంబులెన్స్‌లో సురక్షితంగా ఆడ శిశువుకు జన్మనిచ్చింది. అంబులెన్స్ సిబ్బంది అత్యంత అప్రమత్తంగా వ్యవహరించి తల్లి, శిశువుకు తక్షణ వైద్య సహాయం అందించారు. అనంతరం వారిని సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ 108 అంబులెన్స్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సేవలో ఈఎంటీ ప్రవీణ్ రెడ్డి, పైలట్ సందీప్ కీలకంగా వ్యవహరించారు.



## చైనా సదస్సుకు తాడిచెర్ల మైన్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి

మల్హర్, మే29 విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన తాడిచెర్ల కోల్ బ్లాక్ 01 ఓపెన్ కాస్ట్ మైన్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి అంతర్జాతీయ పర్యటనకు సిద్ధమయ్యారు. చైనాకు చెందిన ప్రముఖ మైనింగ్ యంత్రాల తయారీ సంస్థ 'లిగాంగ్' (ట్రక్స్ ఒ మెషినరీ) అక్కడ నిర్వహించనున్న భారీ సెమినార్‌లో ఆయన పాల్గొననున్నారు. వైస్ ప్రెసిడెంట్‌తో పాటు తాడిచెర్ల మైన్ పిట్ ఇంజనీర్ కిషన్ కూడా ఈ ప్రతిష్టాత్మక సదస్సుకు హాజరవుతున్నారు. మైనింగ్ రంగంలో వస్తున్న సరికొత్త సాంకేతికత, ఆధునిక యంత్రాల వినియోగంపై ఈ సదస్సు జరగనుంది. ఈ నేపథ్యంలో చైనా వెళుతున్న ప్రభాకర్ రెడ్డి, కిషన్‌ల విదేశీ పర్యటన ఘనంగా విజయవంతం కావాలని మైన్ సియస్ఆర్ సూపర్వైజర్ బొబ్బిలి నరేష్ ఆకాంక్షించారు. వారితో పాటు నారమల్ల నరేష్, నారమల్ల నవీన్, ఇందారపు రజాక్, రావుల రాహుల్‌లు అధికారులకు ప్రత్యేకంగా శు భాకాంక్షలు తెలియజేశారు.



# పాలీసెట్ కౌన్సెలింగ్ ప్రారంభించిన డీఈఓ యాదయ్య



బెల్లంపల్లి మే 29 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి:ప్రభుత్వ పాలిటెక్నిక్, బెల్లంపల్లిలో పాలీసెట్–2026 వెబ్ కౌన్సెలింగ్ సర్టిఫికేట్ వెరిఫికేషన్ ప్రక్రియను మంచిర్యాల జిల్లా డీఈఓ ఎస్. యాదయ్య ప్రారంభించారు. నాలుగు రోజుల పాటు నిర్వహించనున్న ఈ కౌన్సెలింగ్ కార్యక్రమంలో ఎంఈఓ మహేశ్వర్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

ఈసందర్బంగా అధికారులు మాట్లాడుతూ

పాలిటెక్నిక్ ప్రవేశాల కోసం హాజరైన విద్యార్థుల సర్టిఫికెట్లను కళాశాల సిబ్బంది పరిశీలించారు. ఇందులో 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్లు, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్ (టీసీ), ఎస్ఎస్‌సీ మెమో, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం తదితర పత్రాలను నిబంధనల ప్రకారం వెరిఫికేషన్ చేస్తున్నారు. అని అన్నారు.

సర్టిఫికేట్ వెరిఫికేషన్ అనంతరం బ్రీఫింగ్ ఆఫీసర్ విద్యార్థులు, తల్లిదండ్రులకు వెబ్ ఆప్షన్ విధానం, కళాశాలల వివరాలు, కోర్సులు, ఫీజు నిర్మాణం, హాస్టల్ సౌకర్యాలపై అవగాహన కల్పిస్తున్నారు.

తదుపరి దశలో వెబ్ ఆప్షన్ ఇన్‌చార్జ్ విద్యార్థుల ర్యాంకు, ఆసక్తి, ప్రాధాన్యత ఆధారంగా వివిధ కళాశాలలు, కోర్సులను నమోదు చేసి ఆప్షన్ ఎక్సర్‌సైజ్ నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు సరైన కళాశాలలో తగిన కోర్సులో సీటు లభించేలా చర్యలు తీసుకుంటున్నారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. ఎం. దేవేందర్, బ్రీఫింగ్ ఆఫీసర్ బి. వెంకటేశ్వర్లు, కౌన్సెలింగ్ ఇన్‌చార్జ్ టి. మధుకర్, వెబ్ ఆప్షన్ ఇన్‌చార్జ్ బి. శ్రీనివాస్,

కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రెస్ మీట్



దౌల్తాబాద్ మే 29 (విజన్ ఆంధ్ర) : వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం బీఆర్ఎస్ నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించారు అభివృద్ధి జరుగుతుంది కాని నాసిరకంగా జరుగుతోందని నిన్న జరిగిన సంఘటన వర్షానికి కూలిపోయిన రోడ్డు పక్కన వంతెన దానిమీద మాట్లాడినందుకు నిన్న నామీద ప్రెస్ మీట్ పెట్టి బుడద జల్లే ప్రయత్నం చేశారు నామీద మాట్లాడినటువంటి కొడంగల్ కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ రెడ్డి శీనుకు ఎమ్మెల్యే టికెట్ వస్తే నాకు సంతోషమని మాజీ జెడ్పిటిసి మహిపాల్ చెప్పుకొచ్చారు రైతులు వర్షానికి నానిపోయి ధాన్యం కొనట్లేదని ధర్నాలు రోడ్లు నాసిరకంగా వేస్తున్నారని ఆరోపించినందుకు మా మీద ప్రెస్ మీట్ లు పెట్టడం కాకుండా పనులను దగ్గరుండి చూసుకొని నాణ్యమైన పనులు చేయాలని చెప్పడం తప్ప అని పేర్కొన్నారు మండల అధ్యక్షులు మైపాల్ రెడ్డి మాట్లాడుతూ దౌల్తాబాద్ గోకాఫ్ ఫసల్వాద్ వెళ్లే రోడ్లో కల్వర్టులు కడుతున్నారు ఇసుక లేకుండా డస్ట్ ఉపయోగిస్తున్నారు అవి ఎంతవరకు గట్టిగా ఉంటాయి వర్షం వస్తే కొట్టుకుపోవా కావాలంటే నాయకులు అక్కడికి వెళ్లి చూడొచ్చు అని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ సమయంలో పనులు చేసుకున్న వాళ్లు ఈరోజు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. అప్పుడు జరిగిన పనులు వాళ్లకు తెలుసు ప్రశ్నిస్తున్నారని కార్యకర్తల మీద గాని దౌర్జన్యం చేసిన సహించేది లేదని హెచ్చరించారు బీఆర్ఎస్ పార్టీ ఎక్కడ అన్యాయం జరిగిన అవకతవకలు జరిగిన నాసిరకంగా పనులు జరిగిన కచ్చితంగా ప్రతి కార్యకర్త ప్రశ్నిస్తాడని ఆయన మాట్లాడారు ఈ కార్యక్రమంలో మైపాల్ రెడ్డి. కోట్ల మైపాల్. భీములు. కేశవరెడ్డి. రమేష్. కిరప్ప. మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సాలూర రైతులు తీవ్ర ఆందోళన..

బోధన్, మే 29 (విజన్ ఆంధ్ర) : గ్రామీణ ప్రాంతాల్లో యూరియా ఎరువుల పంపిణీ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొబైల్ యాప్ బుకింగ్ విధానం రైతులకు కొత్త కష్టాలను తెచ్చిపెడుతోంది. ముఖ్యంగా చదువు రాని రైతులు, స్మార్ట్‌ఫోన్ వాడటం తెలియని వారు,వృద్ధ రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యాప్ ద్వారా మాత్రమే బుకింగ్ చేయాల్సి రావడంతో చాలామంది రైతులు ఓటీపీ వెరిఫికేషన్, ఇంటర్నెట్ సమస్యలు, సర్వర్ ఎర్రర్స్ కారణంగా యూరియా బుక్ చేసుకోలేకపోతున్నారు. చిన్న, పేద రైతుల వద్ద స్మార్ట్‌ఫోన్లు లేకపోవడం వల్ల ఇతరుల సహాయం తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొంతమంది రైతులు గంటల తరబడి ప్రయత్నించినా బుకింగ్ కంప్లీట్ కాకపోవడంతో నిరాశ వ్యక్తం చేస్తున్నారు. మాకు వ్యవసాయం చేయడం తెలుసు కానీ మొబైల్ యాప్ లు వాడటం తెలియదని సాలూర రైతులు శుక్రవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద నిరసన చేపట్టారు. ఎరువుల కోసం కూడా ఆన్లైన్ లో తిరగాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




# కరెంట్ షాక్‌తో రూ.70 వేల విలువైన ఎద్దు మృతి



నిరుపేద పొట్ట కొట్టిన కరెంట్ మర్పల్లి, మే 29 (విజన్ ఆంధ్ర) వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం కోటమ్మర్పల్లి గ్రామానికి చెందిన రైతు తట్టేపల్లి షరీఫ్ కు జీవనాధారమైన ఎద్దు కరెంట్ షాక్‌కు గురై మృతి చెందింది. శుక్రవారం గ్రామ సమీపంలోని , గౌండ్ల శ్రీశైలం గౌడ్ పొలం వద్ద విద్యుత్ వైర్లు తగలడంతో ఈ ఘటన జరిగినట్లు గ్రామస్థులు తెలిపారు. మృతి చెందిన ఎద్దు విలువ సుమారు రూ. 70 వేల వరకు ఉంటుందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. వ్యవసాయ పనులకు ఆధారంగా ఉన్న ఎద్దు మృతి చెందడంతో రైతు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమకు ఇది మరింత భారంగా మారిందని రైతు కన్నీటి పర్యంతమయ్యాడు. అధికారులు స్పందించి రైతుకు తగిన నష్టపరిహారం అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.



# వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి:

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే 29,(విజన్ ఆంధ్ర ప్రతినిధి):

జిల్లాలోని మూడుచింతలపల్లి మండలం కొల్తూరు గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్డి ఎం, సుగుణా బాయి,జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ భిక్షం తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కొనుగోలు కేంద్రంలోని సౌకర్యాలను, ధాన్యం నాణ్యతను పరిశీలించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తూకాలు సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు, కేంద్రానికి ధాన్యం తెచ్చే రైతులకు తాగునీరు, నీడ వంటి కనీస వసతులు కల్పించాలని, తూకం వేసే ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని అన్నారు. తూకం పూర్తయిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధర రైతులకు దక్కేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, నిబంధనల ప్రకారం కొనుగోళ్లు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ సిబ్బంది, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# రైతులకు పచ్చి రొట్టె విత్తనాల పంపిణీ ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ పార్కల రామ్ రెడ్డి

చౌటకూర్ మే 29 (విజన్ ఆంధ్ర) :- మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో శుక్రవారం పచ్చి రొట్టె విత్తనాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ పార్కల రామ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పార్కల రామ్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం అందిస్తున్న పచ్చి రొట్టె విత్తనాలను సద్వినియోగం చేసుకొని పంటల ఉత్పత్తిని పెంచుకోవాలని సూచించారు. భూమి సారాన్ని పెంచడంతో పాటు వ్యవసాయ ఖర్చులను తగ్గించడంలో పచ్చి రొట్టె పంటలు ఉపయోగపడతాయని తెలిపారు. రైతులకు అవసరమైన వ్యవసాయ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని హామీ ఇచ్చారు.

రైతుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, రైతులు ఆధునిక సాగు పద్ధతులను అనుసరించి అధిక దిగుబడులు సాధించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు రామా గౌడ్, మొగులయ్య, రాజేష్ గౌడ్, కర్ణాకర్, చక్రపాణి, దప్పు అశోక్, బాల్రాజ్ తదితరులు పాల్గొన్నారు.



# షాబాద్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సిటీ పోలీసు కమిషనరేట్



## - ప్రజా సమస్యలు పరిష్కారమే మన ధ్యేయం: తరుణ్ జోషి

షాబాద్, మే 29(విజన్ ఆంధ్ర) ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి షాబాద్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించి, విధుల్లో ఉన్న అధికారులతో, సిబ్బందితో మాట్లాడి,రికార్డు లను పరిశీలించినారు. ఈ సందర్శన సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కమిషనర్ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజా ఫిర్యాదులను అత్యంత మర్యాదతో స్వీకరించాలని, బాధితుల సమస్యలను శ్రద్ధగా వినాలని, అలాగే చట్టప్రకారం త్వరితగతిన పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు పోలీస్ వ్యవస్థపై నమ్మకం పెరిగేలా ప్రతి ఫిర్యాదును తీసుకోవాలని ఆయన ఆదేశించారు. అలాగే పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజలతో స్నేహపూర్వక పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యం లేకుండా, సమయపాలనతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్ యొక్క పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అంటూ పిలుపునిచ్చారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి వ్యక్తిని గౌరవంగా చూడడం, వారి సమస్యలను సత్వరంగా పరిష్కరించడం పోలీస్ శాఖ యొక్క ప్రధాన బాధ్యత అని కమిషనర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. వారితోపాటు చేవెళ్ళ డిసిపి యోగేష్ గౌతమ్ , మొయినాబాద్ ఏసిపి కిషన్ పాల్గొన్నారు.

# లిలిహుస్నాబాద్ శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో మైనింగ్ ఇంజనీరింగ్ కోర్సు మంజూరు చేయాలి

## - సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ లేఖలిలి



హుస్నాబాద్, మే 29: హుస్నాబాద్‌లోని శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో బి.టెక్ (మైనింగ్ ఇంజనీరింగ్) కోర్సును ప్రారంభించి, అవసరమైన సిబ్బందిని మంజూరు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లేఖ రాశారు.

తెలంగాణలో, ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో సింగరేణి కాలరీస్ ద్వారా విస్తృత స్థాయిలో బొగ్గు తవ్వకాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అర్హత కలిగిన మైనింగ్ ఇంజనీర్లకు డిమాండ్ పెరుగుతోందని తెలిపారు.

ప్రస్తుతం ప్రభుత్వ విద్యాసంస్థల్లో బి.టెక్ (మైనింగ్ ఇంజనీరింగ్) చదివే అవకాశాలు చాలా పరిమితంగా ఉన్నాయని, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులు ప్రైవేట్ కళాశాలల్లో అధిక ఫీజుల కారణంగా ఈ కోర్సును అభ్యసించలేకపోతున్నారని మంత్రి వివరించారు.

హుస్నాబాద్ ప్రాంతం బొగ్గు గనులకు సమీపంలో ఉండటంతో పాటు గనుల పరిశ్రమలకు అనుకూల ప్రాంతంగా ఉన్నందున, శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో కొత్తగా ఏర్పాటైన ఇంజనీరింగ్ కళాశాలలో మైనింగ్ ఇంజనీరింగ్ కోర్సు ప్రవేశపెట్టడం ద్వారా స్థానిక విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

ఈ నేపథ్యంలో హుస్నాబాద్ శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో బి.టెక్ (మైనింగ్ ఇంజనీరింగ్) కోర్సును వెంటనే ప్రారంభించి, అవసరమైన అధ్యాపక మరియు సిబ్బంది పోస్టులను మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.

# ఎస్.ఆర్.ఎల్.ఐ.పీ. ప్రాజెక్టు పురోగతిపై అధికారులతో సమీక్షా సమావేశం

కల్లూరు, మే 29(విజన్ ఆంధ్ర ) ఎస్.ఆర్.ఎల్.ఐ.పీ. ప్రాజెక్టు పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్.

ప్రాజెక్టు సంబంధించిన భూసేకరణ లక్ష్యాలు,ప్రస్తుతం కొనసాగుతున్న పనుల పురోగతి, ఎదురవుతున్న సమస్యలు మరియు నిర్దేశిత గడువులలో పనుల పూర్తి కోసం తీసుకోవలసిన చర్యలపై సమగ్రంగా చర్చించారు.

సమావేశంలో గౌరవ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ ప్రాజెక్టు పనులు నిర్దేశించిన కాలవ్యవధిలో పూర్తి కావడానికి సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న అంశాలను వేగవంతంగా పరిష్కరించి, లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలని సూచించారు. అలాగే, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎలాంటి ఆలస్యం లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ప్రాజెక్టు అమలులో మెరుగైన పురోగతి సాధించేందుకు అన్ని శాఖలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించాలని గౌరవ సబ్ కలెక్టర్ సూచించారు. నిర్దేశిత గడువుల్లో ప్రాజెక్టు లక్ష్యాలను సాధించేందుకు సంబంధిత అధికారులు సమిష్టి కృషి చేయాలని ఆయన ఆదేశించారు.



# మహిళల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

## - ఏఎంసీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి

నంగునూరు మండలం మే 29 విజన్ ఆంధ్ర మహిళలను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఏఎంసీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి అన్నారు. శుక్రవారం నంగునూరు మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో నిర్వహించిన స్వయం సహాయక సంఘాల వారోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు రూ. 28,00,786 మార్కెటింగ్ కమిషన్ చెక్కులు, రూ. 1,09,00,000 బ్యాంకు రుణాల చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్లు వంటి అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తోందని తెలిపారు. మన మండలానికి ఇప్పటికే ఆర్టీసీ బస్సు మంజూరైన విషయాన్ని గుర్తు చేస్తూ, సోలార్ ప్లాంట్ కేటాయింపునకు ఇన్‌చార్జి మంత్రితో మాట్లాడి మండలానికి మంజూరు అయ్యేలా కృషి చేస్తామని చెప్పారు. అలాగే నంగునూరులో రూ. 50 లక్షల వ్యయంతో మోడల్ గ్రామ సంఘ భవనం నిర్మించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలపోచయ్య, తహశీల్దార్ , ఏపీఎం శ్రీనివాస్, సీసీలు, మండల సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 11 వరోజు కు చేరిన వివోఏల సమ్మె



కల్లూరు, మే 29(విజన్ ఆంధ్ర ) : మండలం పరిధిలోని గ్రామీణ ప్రాంతంలో పనిచేస్తున్న స్వయం సహాయక సంఘ సభ్యులకు వివోఏలు గత 22 సంవత్సరాలుగా పలు రకాల సేవలు అందిస్తూ వారు అభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్నారు.

ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు నాగమణి నీలవేణి లు మాట్లాడుతూ , మండల సమైక్య కార్యాలయం ముందు నేటికీ 11 రోజుల నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం నుంచి స్పందన లేదని ప్రభుత్వం స్పందించి వారి డిమాండ్లను ప్రస్తుతం 5000 గౌరవ వేతనంను ఇస్తూ వారిని వెట్టిచాకిరి కి గురి చేస్తున్నారని గౌరవ వేతనం కాదు కనీస వేతనం చట్టం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈఎస్ఐ పిఎఫ్, పెన్షన్ సౌకర్యం, ట్యాబ్ సౌకర్యం, సీనియర్ వివో ఏ లకు సిసిలుగా పదోన్నతి కల్పించాలని నిరవధిక సమ్మెతో నిరసన వ్యక్తం చేస్తున్నారు.

ఈ కార్యక్రమంలో మణి, షహనాజ్, విజయలక్ష్మి, మాధవి ,కృష్ణవేణి ,లలిత, మల్లిక, దేవమణి, జ్యోతి, కళావతి ,అరుణ, కోటేశ్వరి, పద్మ, వెంకట రావమ్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ట్రావెల్ వెహికల్స్ కార్యాలయని ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ

భూపాలపల్లి జిల్లా : 29 మే 2026 ( విజన్ ఆంధ్ర ) భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి ఏరియా ఆసుపత్రి దగ్గర లో ట్రావెలింగ్ వెహికల్ సెల్ఫ్ డ్రైవింగ్ కార్యాలయమును ప్రారంభించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.

మా వద్ద అన్ని రకాల ట్రావెలింగ్ వెహికల్స్, పెండ్లిళ్లకు, విహార యాత్రకు ఏ సీ నాన్ ఏ సీ ల మినీ బస్సులు మా వ్యాపారాలు వద్ద లభించును తీర్థయాత్రలకు తీసుకువెళ్లే కార్లు టాటా సఫారీ ఇన్నోవా టెంపుల్ క్రూజర్లు సెల్ఫ్ డ్రైవింగ్ కొరకు ఇవ్వబడునని సింగరేణి ఉద్యోగులు మరియు జెన్ కో ఉద్యోగులు వ్యాపార వాణిజ్య నాయకులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని షాపు యజమాని వంశీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, స్థానిక కౌన్సిలర్ అప్పం కిషన్ మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు





# మహిళా సంఘాలకు రూ.5.34 కోట్ల రుణాల పంపిణీ

బెల్లంపల్లి మే 19 విజన్ ఆంధ్ర 99 రోజుల ప్రజా పాలన ప్రగతి -- ప్రణాళికలో భాగంగా మహిళా సంఘాల సమావేశం నెన్నెల మండల కేంద్రంలోని ఎంపిడీవో కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మహిళా సంఘాల సమావేశం. ఈ కార్యక్రమంలో 36 మహిళా సంఘాల గ్రూపులకు బ్యాంక్ లింకేజ్ ద్వారా రూ.5 కోట్ల 34 లక్షల రుణాల చెక్కులను పంపిణీ చేశారు.

అదేవిధంగా నెన్నెల మహిళా ఉత్పత్తిదారుల సంఘాలకు అటుకుల ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు కోసం రూ.31 లక్షల 50 వేల ఆర్థిక సహాయం అందజేశారు. పశుగ్రాసం పెంపకం, షాప్ కట్టర్లు మరియు పెరటి కోళ్ల పెంపకం కోసం మరో రూ.5 లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేశారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం..

**ఉచిత యోగ తరగతులకు ఆహ్వానం**

**- ఆరోగ్యకర జీవనానికి యోగ అవసరం : బిల్లపాటి కృష్ణారెడ్డి**



చేవెళ్ల, మే 29 (విజన్ ఆంధ్ర): యోగ సాధనతో శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని నిర్వాహకులు బిల్లపాటి కృష్ణారెడ్డి అన్నారు. చేవెళ్లలోని మోడల్ స్కూల్ ప్రాంగణంలో ప్రతిరోజు ఉదయం 5:30 గంటల నుంచి 6:30 గంటల వరకు ఉచిత యోగ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యోగ సాధనతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. నిత్యజీవితంలో ఒత్తిడిని తగ్గించడంలో యోగ కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ యోగను అలవాటు చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగ ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఈ ఉచిత యోగ తరగతులకు స్థానిక ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు పాల్గొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ

పాపన్నపేట, 29 మే, విజన్ ఆంధ్ర; పాపన్నపేట మండలంలోని అర్హులైన 104 మంది లబ్ధిదారులకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల కింద మొత్తం రూ.1,04,12,064 విలువైన చెక్కులను మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లల వివాహాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు నరేందర్ గౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# చింతకాని మండల పరిధిలో విఓఏల నిరవధిక ధర్నా..

**11వ రోజుకు చేరిన ఆందోళన..!**

**- విఓఏల ధర్నాకు భారతీయ జనతా పార్టీ మద్దతు: డిమాండ్లు నెరవేరే వరకు పోరాటం..!**

**- జీవో 58తో చిక్కుల్లో విఓఏలు, రూ.8000 జీతంతో తీరని కష్టాలు: ప్రభుత్వం ఆదుకోవాలని విన్నపం..!**



చింతకాని, మే 29. విజన్ ఆంధ్ర: ఖమ్మం జిల్లా చింతకాని మండల పరిధిలో విఓఏలు స్థానిక ఎంపిడీవో కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మెకు దిగారు. ఈరోజుతో ఆందోళన 11వ రోజుకు చేరుకుంది. ఈ ధర్నాకు చింతకాని మండల బిజెపి పార్టీ మద్దతిస్తుందని మండల అధ్యక్షుడు కొండ గోపి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గ్రామీణ పేదరిక నిర్మూలన కోసం 24 గంటలు పని ధ్యాసలో తెల్లవారుజాము 5 నుండి అర్ధరాత్రి 10 వరకు, సెలవులు, పండుగలు లేకుండా రక్తం చెమటగా మార్చి సేవ చేస్తున్న విఓఏలకు నెలకు కేవలం రూ.8,000 ఇవ్వడం ప్రభుత్వ నిరంకుశత్వానికి పరాకాష్ట. నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతుండగా ఈ జీతం వారం రోజులకే ఆవిరైపోతోందిఅని అన్నారు. ఆకలి బాధలు, అనారోగ్య సమస్యలతోసతమతమవుతున్నా ఒక్కరోజు సెలవు దొరకని దుస్థితిలో ఉన్నామని, కుటుంబాన్ని పోషించలేక ఆత్మహత్యల ఆలోచనలు వస్తున్నాయని విఓఏలు తమ గోడును వెళ్లబోసుకున్నారు. 2009 నుంచి పనిచేస్తున్నా ఒక్క పదోన్నతి, వేతన పెంపు లేదని, 15 ఏళ్లుగా ఉద్యోగ భద్రత, భవిష్యత్తుపై భరోసా లేకుండా బతుకుతున్నామని వాపోయారు. జీవో 58 వీరి పాలిట మరణశాసనంగా మారిందని, మహిళా విఓఏలు నెలసరి సమయంలో, నిండు గర్భంతోనూ విధులకు హాజరుకావాల్సి రావడం మానవ హక్కుల ఉల్లంఘనే అని మండిపడ్డారు. కనీస వేతనం రూ.20,000 తక్షణమే అమలు చేయాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ వర్తింపజేయాలని, అర్హులకు సీసీలుగా పదోన్నతి కల్పించాలని, రూ.20 లక్షల ఆరోగ్య బీమా ఇవ్వాలని, జీవో 58ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు నెరవేరే వరకు విఓఏలతో భుజం కలిపి బీజేపీ పోరాడుతుందని, అలాగే ప్రభుత్వం వైఖరి మార్చుకోకపోతే జిల్లానే కాదు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేస్తామని కొండ గోపి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోరిపల్లి శ్రీను, బుర్ర శ్రీను, ప్రధాన కార్యదర్శి గోదా మంగయ్య, ఇమ్మడి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు కొండ వెంకన్న, అంజన, సిద్ధార్థ, వేముల ఎల్లయ్య, పామర్తి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలి

**--యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమేర్ అబ్దుల్లా.**

**--తాండూరు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా.**

**--పాల్గొన్న యూత్ కాంగ్రెస్ నేతలు నాయకులు, కార్యకర్తలు.**



తాండూరు, మే 29: (విజన్ ఆంధ్ర) పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని తాండూరు యూత్ కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. శుక్రవారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఇందిరా చౌక్ లో దర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కావలి సంతోష్ కుమార్, పట్టణ అధ్యక్షులు బాతుల నాగరాజు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమేర్ అబ్దుల్, తాండూరు నియోజకవర్గ అధ్యక్షులు తుపాకుల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెంచిన గ్యాస్ సిలిండర్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ధరలు పెంచుతూ పేదల నడ్డి విరుస్తోందని మండిపడ్డారు. 2014లో ఉన్న క్రూడ్ ఆయిల్ ధర 2024 వరకు 10 డాలర్లు తగ్గినా కూడా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు ఇప్పటికే రెండింతలు పెంచారని అన్నారు. వీటి ధరలను పెంచడం వల్ల సామాన్యులు ఉపయోగించే ఉప్పు, పప్పు, వంటి నిత్యావసర వస్తువులతో పాటు కట్టుకునే బట్టలపై కూడా భారం పడుతుందని అన్నారు. పేదలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా కేంద్రం పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జగదీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్, కె జగదీష్, మండల అధ్యక్షులు సుధాకర్, బషీరాబాద్ మండల అధ్యక్షుడు సతీష్, పెద్దేముల్ మండల అధ్యక్షుడు మహేష్, సందీప్ రెడ్డి, శ్రీహరి, మాణిక్, రఫీక్, జగదీష్, నవీన్, తేజ, సునీల్, రామకృష్ణ, సురేష్, సుధీర్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మృతి చెందిన స్నేహితునికి కన్నీటి వీడ్కోలు పలికిన తోటి స్నేహితులు

**కాంగ్రెస్ నాయకుడు కర్ర రవీందర్ రెడ్డి మృతి పట్ల తీవ్ర సంతాపం తెలిపిన గ్రామ ప్రజలు**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మే 29 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పొట్లపల్లి గ్రామానికి చెందిన తమ తోటి స్నేహితుడు కాంగ్రెస్ నాయకుడు కర్ర రవీందర్ రెడ్డి రెండు కిడ్నీలు చెడిపోయి అనారోగ్యంతో మంగళవారం ఉదయం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో మృతి చెందాడు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి ఐదవ తరగతి వరకు పొట్లపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో పదవ తరగతి వరకు హుస్నాబాద్ జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుకున్నాడు. రవీందర్ రెడ్డి మృతి పట్ల 93 -94 బ్యాచ్ స్నేహితులు తన పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ కన్నీళ్ల పర్యంతమయ్యారు. తీవ్ర సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా తనతోటి స్నేహితులు మాట్లాడుతూ చిన్ననాటి నుండి ప్రతి ఒక్కరితో ప్రేమగా పలకరించే తమ స్నేహితుడు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో కిడ్నీలు చెడిపోయి చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మరణించడం చాలా బాధాకరమన్నారు. ప్రతి ఒక్కరి క్షేమం కొరకు పొట్లపల్లి గ్రామంలో అభివృద్ధికి పాటుపడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకునిగా అంచలించలిగా ఎదుగుతున్న నాయకుడు రవీందర్ రెడ్డి మరణించడం చాలా బాధాకరం అన్నారు. తమ తోటి స్నేహితున్ని చూడటానికి పొట్లపల్లి గ్రామానికి స్నేహితులు బంధువులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. తోటి స్నేహితుని అంతమయాత్రలో పాల్గొన్నారు. తోటి స్నేహితుడు రవీందర్ రెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పొట్లపల్లి గ్రామ ప్రజలు స్నేహితులు పాల్గొన్నారు.